RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 4 జనవరి 2026 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:181

## వలసల జిల్లా పాలమూరు బిడ్డగా కరువు కష్టాలు, పేదరికం ఎలా ఉంటుందో నాకు పూర్తిగా తెలుసు

### శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతుందని, ఇందుకు కాంగ్రెస్ కారణమని కెసీఆర్ విమర్శించారు గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలు ఇప్పుడు ఎలా ఉపయోగపడతాయో, ఈ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై తన అనుభవంతో సూచనలు ఇస్తారని అనుకున్నాం అందుకే కృష్ణా జలాలపై ఒకరోజు, గోదావరి జలాలపై ఒకరోజు సభలో చర్చిద్దామని ఆహ్వానించాం ఈ శాసన సభకు ఒక పవిత్రత ఉంది.ఈ సభలో జరిగే చర్చలను, విషయాలను, అందులోని వాస్తవాలను ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో నమ్ముతారు. ఎందుకంటే... ఇక్కడ అబద్దానికి ఆస్కారం లేదు. మాటల గారడీలకు స్థానం లేదు. ప్రజల ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలే తప్ప రాజకీయ ప్రయోజనాలకు ఇది వేదిక కాబోదు.తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల ప్రాతినిధ్యానికి ప్రతిరూపం ఈ సభ.ఈ సభలో మాట్లాడే ప్రతిమాట రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా ఉంటుందన్న నమ్మకం ప్రజల్లో ఉంటుంది. గడచిన రెండేళ్లుగా ప్రతిపక్ష నాయకుడు సభకు రావడం లేదు. సభకు రండి అని నేను పదే పదే విజ్ఞప్తి చేశా. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉంది అని చెప్పుకునే ప్రధాన ప్రతిపక్ష నేత సభకు రాలేదు సభలోకి రాము, చర్చలో పాల్గొనం అని హరీష్ రావు మాట్లాడటం చట్టసభలను అవమానించడమే మీరు సభ పెట్టండి మీ బట్టలు ఒడదీస్తామన్నారు తోలు తీస్తామని కేసీఆర్ మాట్లాడారువారు సభలో చర్చలో పాల్గొని ఉంటే× ఎవరి బట్టలు ఎవరు ఊడదీస్తారు.. ఎవరి తోలు ఎవరు తీస్తారు అనేది తెలంగాణ ప్రజలకు తెలిసేది

ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడే అప్పటి ప్రభుత్వం తెలంగాణ ప్రాంతంలో వీలైనన్ని సాగునీటి ప్రాజెక్టులు మంజూరు చేసింది. 2005 నుంచి 2014 నాటికే కృష్ణా బేసిన్ లో ఎస్ ఎల్ బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, పాలమూరు రంగారెడ్డి, డిండి, మక్తల్ నారాయణపేట కొడంగల్, కోయిల్ సాగర్ ప్రాజెక్టులు చేపట్టింది. 2014లో అధికారం చేపట్టిన బీఆర్ఎస్ ఈ ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేయాల్సిందిపోయి అసంపూర్తిగా వదిలేసింది.

490 టీఎంసీలు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు కేటాయిస్తే.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక× కేసీఆర్, హరీష్ రావు బాధ్యతలు చేపట్టాక తెలంగాణ ప్రజలకు మరణ శాసనం రాశారు 2015 జూన్ లో జరిగిన కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో జరిగిన అంతర్రాష్ట్ర సమావేశంలో 299 టీఎంసీలకు అంగీకరించారు. ఉమ్మడి ఏపీకి కేటాయించిన 811 టీఎంసీలల్లో తెలంగాణకు 490 టీఎంసీలు అడగాల్సిందిపోయి 299 టీఎంసీలకు ఒప్పుకుని సంతకం పెట్టారు 21.09.2016 న జరిగిన అపెక్స్ మీటింగ్ లోనూ మనకు 299 టీఎంసీలు చాలు అని కేసీఆర్ తాత్కాలిక నీటి వాటాలకు ఒప్పుకొని వచ్చారు.06.10.2020లో జరిగిన రెండో అపెక్స్ మీటింగ్ లోనూ ఈ కేటాయింపులే కొనసాగించండి.. అని శాశ్వతంగా ఒప్పుకొని వచ్చారు.

కృష్ణా జలాలపై బహిరంగ సభలు కాదు.. సభలోనే చర్చించాలని మేం కెసీఆర్, హరీష్ ను ఆహ్వానించాం పదేళ్లు కృష్ణా నీటిని ఏపీ తరలించుకుపోయేందుకు సహకరించి తెలంగాణకు తీరని అన్యాయం చేశారు.వివరాలతో సభలో చర్చిద్దామంటే సభకు రాకుండా వెళ్లిపోయారు.

## మరో మూడు విడతల్లో ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం.. మంత్రి పొంగులేటి



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి °హైదరాబాద్ జనవరి 3: మరో మూడు విడతల్లో ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం శాసనసభలో ఆయన మాట్లాడారు. సింగరేణి ప్రాంతాల్లో పట్టాల పంపిణీపై కేబినెట్ చర్చ జరిపారు. చెంచులు అందరికీ మొదటి విడతలోనే ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో 12, 500 ఇందిరమ్మ ఇళ్లు, గత ప్రభుత్వం కమీషన్ల కోణంలోనే ఇళ్లను పంపిణీ చేసిందని, తెలియజేశారు. ఆగిపోయిన డబుల్ బెడ్ రూమ్ లు ఇళ్లకు నిధులు ఇస్తున్నామని, గత ప్రభుత్వం పింక్ కలర్ షర్ట్ ఉంటేనే ఇళ్లు ఇచ్చిందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగించడం హేయమైన చర్య

### శాసన మండలిలో మహేష్ కుమార్ గౌడ్..



మహాత్మాగాంధీ మన దేశంలోనే కాదు.. ప్రపంచం గర్వించదగ్గ త్యాగశీలి.ఉపాధి హామీ చట్టం లో మార్పులు తేవడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుంది.కేంద్రం తప్పుడు చరిత్ర ను రాసే ప్రయత్నం చేస్తుంది. దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ, దేశస్వాతంత్యం కోసం 12 ఏళ్ళు జైలు జీవితం గడిపిన నెహ్రూ లను మరిపించే ప్రయత్నం చేస్తుంది.దేశంలో వలసల నివారణ కోసం ప్రధానమంత్రి, సోనియా గాంధీ తీసుకువచ్చిన గొప్ప చట్టం.పేదలకు ఉపాధి హక్కు ను కల్పించి జీవనోపాధిని కల్పించింది.20 ఏళ్ళు గా కోట్ల మంది ఆకలి తీర్చిన చట్టం ఇది.ఉపాధి హామీ పనుల్లో 90 శాతం మంది లబ్ధిదారుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసిలే.62 శాతం మంది మహిళలు లబ్ధి పొందారు.పేదలకు ఆపన్న హస్తం లా నిలిచిన ఉపాధి హామీ ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ వస్తుంది.ఒక తెలంగాణ లోనే గత ఏడాది 6 కోట్ల పనిదినాలు తగ్గించారు.పేదల పొట్ట కొట్టి కార్పోరేట్ శక్తులను పెంచి పోషించడమే బీజేపీ విధానం.పెట్రోల్, డిజిల్ రేట్ మూడింతలు పెరిగింది.అంతర్జాతీయ మార్కెట్ క్రూడాయిల్ ధరలు తగ్గినా..దేశంలో రేటు పెరుగుతుంది. కేంద్ర ఆర్థిక విధానాల వల్ల రా(ష్టాల ఆదాయ వనరులు తగ్గాయి.ఇది చాలదు అన్నట్లు ఉపాధి హామీ నిధుల్లో 40 శాతం భారం వేయడం అన్యాయం.కేంద్రం చర్యల వల్ల ఒక్క తెలంగాణ మీదే 1800 కోట్ల అదనపు భారం పడుతుంది.

## ఇదే కాంగ్రెస్‌కు, బీఆర్ఎస్‌కు ఉన్న తేడా..

### ఉత్తమ్‌పై హరీశ్‌రావు ధ్వజం

హైదరాబాద్ జనవరి 3 ;మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో ఆడియో, వీడియో ప్రజెంటేషన్ నిర్వహిస్తే సభకు హాజరుకాబోమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాసిన లేఖ గుర్తుందా అని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా 30-03-2016 న మీరు స్పీకర్‌కు రాసి సంతకం పెట్టిన ఉత్తరం గుర్తుందా? అని నిలదీశారు. “అసెంబ్లీలో ఆడియో?విజువల్ ప్రెజెంటేషన్ నిర్వహిస్తే, అది భారత దేశ పార్లమెంట్ సంప్రదాయాలకు విరుద్ధం. అందుకే మేము సభకు హాజరుకాబోము.” అని నాడు టీపీసీసీ అధ్యక్షుడిగా లేఖ రాసి.. నేడు మంత్రి హోదాలో అసెంబ్లీ హాలులో ప్రజెంటేషన్‌కు సిద్ధపడటం.. మీ రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.ఆ ఉత్తరంపై నేటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పద్మావతి సంతకాలు చేశారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనైతికత, ద్వంద్వ ప్రమాణాలను ఈ ఒక్క ఉత్తరం బట్టబయలు చేస్తుందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విలువలు, రాజ్యాంగం, పార్లమెంట్ స్ఫూర్తి వంటి మాటలు వల్లెవేస్తారని.. అధికారంలోకి రాగానే అదే విలువలకు తిలోదకాలు ఇస్తారని మండిపడ్డారు. ఇదే కాంగ్రెస్ పార్టీ అసలు నైజమని వ్యాఖ్యానించారు.అధికార పక్షానికి ప్రజెంటేషన్‌కు అనుమతినిస్తే.. బీఆర్ఎస్‌కూ అదేవిధంగా అనుమతి ఇవ్వాలని బీఏసీ సమావేశంలో, ఉత్తరం ద్వారా స్పీకర్‌ను కోరామని హరీశ్‌రావు తెలిపారు. అయినప్పటికీ ఆ అభ్యర్థనను స్పీకర్ తిరస్కరించారని పేర్కొన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి మధ్య ఉన్న అసలు తేడా అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. కాంగ్రెస్ అన్ని సంప్రదాయాలు, పద్ధతులు, మర్యాదలకు భంగం కలిగిస్తూ.. రాజ్యాంగానికే తూట్లు పొడవడాన్ని తన మార్పుగా చూపిస్తోందని ఎద్దేవా చేశారు. ఆ మార్పు అసలు అర్థం ఏమిటో ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

## నల్గొండ జిల్లా రిజర్వాయర్లు రావాలి

### ఎస్సార్ ఎస్పీ స్టేజీ -2 కాల్వను పరిశీలించిన కవిత

వార్తా 2 లో

## మార్చిలో ‘ఆపరేషన్ సిందూర్ 2.0’..!

### ఆపరేషన్ సిందూర్ 2.0’ మార్చినెలలోనే మొదలు కానుందా?

కశ్మీరంలో మంచు కరిగి.. ఎండాకాలం మొదలవ్వగానే సైన్యం రంగంలోకి దిగి, ఉగ్రవాదుల పీచమణచనుందా?? ఈ దెబ్బతో పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాదులకు దబిడిదిబిడేనా?? ఈ ప్రశ్నలకు భారత వర్గాల నుంచి ఎలాంటి సమాచారం లేకున్నా.. పీవోకేలో లాంచ్ ప్యాడ్లను ఏర్పాటు చేసుకుని, భారత్‌కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్న లష్కరే తాయిబా, జైషే మహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థలు మాత్రం అవుననే సమాధానం ఇస్తున్నాయి. అటు పీవోకేతోపాటు.. ఇటు జమ్మూకశ్మీర్‌లో పాగావేసుకున్న ఉగ్రవాదులు సైతం ఈ సమాచారంతో బెంబేలెత్తుతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రార్థనల అనంతరం ఉగ్రవాద సంస్థలు ఈ మేరకు సమాచారాన్ని అందిపుచ్చుకున్నాయి. రెండు పేజీల సందేశాన్ని ఉగ్రవాద సంస్థలు పరస్పరం అందిపుచ్చుకుంటున్నాయని, అందులో పాకిస్థాన్ నిఘా సంస్థ హెచ్చరికలను ఉటంకిస్తున్నాయని అత్యంత విశ్వసనీయవర్గాలు వెల్లడించాయి ఈ పత్రిక ద్వారా ఉగ్రవాదులకు సైన్యం ఆపరేషన్, తదుపరి సన్నాహాల గురించి తెలియజేస్తున్నారు. 33 ఏళ్లుగా పరారీలో ఉన్న జహంగీర్ అనే ఉగ్రవాదితో ఇంటర్వ్యూ కూడా ఇందులో ఉంది.చొరబాట్ల ప్రణాళిక సిద్ధం, రాశారు- పరిస్థితికి సమాధానం ఇవ్వకపోతే పరిస్థితి మరింత దిగజారుతుంది ఉగ్రవాద సంస్థలు సందేశం ఇవ్వడానికి జిజఎ పేరుతో లేఖ పంపుతున్నాయి. జిజఎ అంటే - నా ఆత్మ యొక్క ఉనికి ద్వారా నా జీవితం ఉంది. నెల రోజుల వ్యవధిలోనే ఈ నెట్ వర్క్ తరపున పలుమార్లు ప్రకటనలు చేసి ఉగ్రవాద గ్రూపులకు పంపారు. ఈ ప్రకటనలలో ఒకటి 9 పేజీలు. దాని చివరి పేజీలో, భారత సైన్యం యొక్క సన్నద్ధత గురించి ప్రస్తావన ఉంది. నవంబర్ 10న జరిగిన ఢిల్లీ పేలుళ్లను ప్రస్తావిస్తూ హెచ్చరికలు జారీ చేశారు. అయితే.. ఇంగ్లిష్, ఉర్దూ భాషల్లో ఉన్న ఈ లేఖలు

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ 12 మంది మావోయిస్టులు మృతి



ఛత్తీస్‌గఢ్ జనవరి 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో శనివారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మరణించారు.కిష్టారం అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. మృతిచెందిన వారిలో కుంట ఏరియా కార్యదర్శి మంగడు మృతిచెందినట్లు తెలిసింది. ఘటనాస్థలిలో ఏకే 47, ఇన్సాస్ రైఫిల్స్, ఇతర ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు బీజాపూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మరణించారు.

ప్రజాబలం

4 జనవరి 2026 ఆదివారం

# కరిగిపోతున్న డాలర్ డ్రీమ్స్...

అగ్రరాజ్యం అమెరికా విదేశీ ఉద్యోగులను తగ్గిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అమెరికా వెళ్లాలని భావిస్తున్న ప్రయాణికులకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చేలా టూరిస్ట్ వీసా ఫీజులను యూఎస్ భారీగా పెంచింది అన్న వార్తలు ఇప్పుడు హల్చల్ చేస్తున్నాయి. ఈ నిర్ణయంతో ముఖ్యంగా భారతీయులు, విద్యార్థులు, పర్యాటకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక విదేశీ ఉద్యోగులపై కక్ష గట్టాడు. ముఖ్యంగా భారతీయులను వెళ్లగొట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు.నూతన సంవత్సరాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ మార్పులు అమల్లోకి తీసుకువచ్చినట్లు చెప్తున్నారు. దీని ప్రకారం ఇప్పటివరకు 17 వేల రూపాయలు వీసా ఫీజుగా చెల్లిస్తే, ఇకపై 40వేల రూపాయలు వీసా ఫీజుగా చెల్లించాలి. కానీ ఇందులో కొంత ఉపశమనం ఇచ్చే వార్త కూడా యూఎస్ ప్రభుత్వం చెప్పింది, ఎవరైతే యూఎస్ వెళ్లి తిరిగి చెప్పిన సమయంలోనే తిరిగి వస్తారో వారికి వీసా ఇంటిగ్రిటీ ఫీజుగా వసూలు చేసే 250 డాలర్లు తిరిగి ఇస్తారని చెప్తున్నారు.అయితే యూఎస్ తాజా నిర్ణయం అయిన వీసా ఫీజుల పెంపుతో విదేశీ ప్రయాణ ఖర్చులు మరింత పెరిగే అవకాశముంది. ఇప్పటికే విమాన టికెట్లు, హోటల్ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో తాజా నిర్ణయం ప్రయాణికులపై అదనపు ఆర్థిక భారం పడుతుంది. ముఖ్యంగా అమెరికాకు టూరిజం, బిజినెస్, కుటుంబ సభ్యుల సందర్శన కోసం వెళ్లే వారికి ఈ నిర్ణయం ఇబ్బందికరంగా మారింది. డాలర్ డ్రీమ్స్! అమెరికాలో ప్రస్తుతం ఉత్పన్నం అవుతున్న పరిస్థితులు.. భారతీయ మిడిల్ క్లాస్ ను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ విషయం అందరూ పదేపదే చర్చించుకుంటున్నారు. అయితే.. ఎందుకు ఆందోళన చెందాలి? అనేది ముందుగా మనం ఆలోచించాలి. అమెరికాలో ఉద్యోగాలు ఇక తగ్గిపోతాయనే భయం, అమెరికాకు చేసే ఎగుమతులు మందగిస్తాయనే భయం.. మిగిలిన యావత్ ప్రపంచాన్ని కూడా ఆందోళనకు గురిచేస్తుండవచ్చు. కానీ కొంచెం లోతుగా, భిన్నంగా ఆలోచిస్తే ఇవన్నీ కూడా అర్థం లేని భయాలే అనిపిస్తుంది. అధిక సంపాదన, అధిక లాభాలు.. ఇలా 'అధిక' అనే పదాన్ని పట్టించుకోకపోతే గనుక.. ఇక ఎవ్వరికీ ఏ చింతా లేదు. నిజానికి ఈ భయాలు మనం పరాధీనులుగా మారిపోతున్నామా అనే అనుమానాన్ని మనకు కలిగిస్తున్నాయి. అమెరికాలో చదువులకోసం లక్షలు కాదు కదా.. కోట్ల రూపాయలు అయినా ఖర్చు పెట్టడానికి మిడిల్ క్లాస్ కూడా సిద్ధమవుతున్నారు. అందరిలోనూ ఇప్పుడు ఆందోళనే.అమెరికాలో పై చదువుల కోసం వెళ్లే వారు నిజంగానే చదువు మీద శ్రద్ధతో వెళుతున్నారా? 'భారత దేశంలో దొరకని నాణ్యమైన విద్య నేర్చుకోవచ్చు' అనే నమ్మకంతో వెళుతున్న వారు ఎందరు? కనీసం ఒక్క శాతం అయినా కేవలం ఇక్కడ నేర్చిన విద్యను మరింత మెరుగుపరుచుకోవడానికి మాత్రమే అమెరికాకు వెళ్లి రావాలని అనుకునే వాళ్ళు ఉన్నారా? ఈ ప్రశ్నలకు ఉన్నారని జవాబు చెప్పడం చాలా కష్టం. అమెరికా చదువుల కోసం వెళుతున్న వారిని కదలిస్తే.. అక్కడి డాలర్ల సంపాదన గురించి.. ఇక్కడకు అక్కడకు సంపాదనలో ఉండే తేడా గురించిన ఆశ కనిపిస్తున్నదే తప్ప.. అక్కడి చదువులు తమను ఎంత పదును పెడుతున్నాయనే చర్చ ఎప్పటికీ ఉండదు.అమెరికాలో చదువుకోవడానికి వెళుతున్న విద్యార్థులు కూడా అన్ని రకాల నిబంధనలను అతిక్రమించి.. చిరుద్యోగాలు, కూలిపనులు చేసుకుంటూ డాలర్లు సంపాదించడానికి వెళ్లిన తొలిరోజునుంచి దృష్టి పెడుతుండడాన్ని కూడా మనం గమనినంచాలి. ట్రంప్ సుంకాలు విధించినప్పటినుంచి భారత్ నుంచి ప్రధానంగా ఫార్మా, ఆక్వా తదితర రంగాలు ప్రభావితం అవుతాయని అంతా అంచనా వేస్తూ వచ్చారు. ఈ రంగాలు దెబ్బతింటాయని, ఎగుమతులు తగ్గుతాయని, ఆ పరిశ్రమల మీద ఆధారపడిన వేలమంది జీవితాలు గందరగోళంలో పడతాయని రకరకాల వ్యాఖ్యానాలు వినిపిస్తూ వస్తున్నాయి. అయితే ఈ రంగాలతో సంబంధం లేని, అమెరికా పరిణామాలతో సంబంధంలేని సగటు భారతీయుల వాదన మరోరకంగా వినిపిస్తూ ఉంటుంది.ఆక్వారంగమే తీసుకుందాం. అమెరికా ఎగుమతుల పుణ్యమాని.. వేల ఎకరాల సారవంతమైన పంట భూములు చేపల, రొయ్యల చెరువులుగా మారిపోయాయి. దీని వల్ల.. భూసారం దెబ్బతింటోంది. పర్యావరణానికి అనన్యమైన హాని జరుగుతోంది. భూగర్భజలాలు కూడా నాశనం అవుతున్నాయి. రకరకాల కాలుష్యాలు పెరుగుతున్నాయి. ఇదంతా పర్యావరణ వేత్తలు ఆక్వారంగం విశ్వరూపం గురించి వెలిబుచ్చే ఆవేదనలు. అదేసమయంలో సగటు వ్యక్తుల వాదన ఇంకోటి కూడా ఉంది. మన ఆక్వా ఉత్పత్తుల్లో అత్యంత నాణ్యమైన రొయ్యలను భారతీయ మార్కెట్ కు అస్సలు అందుబాటులో ఉంచకుండా పూర్తిగా ఎగుమతులు చేసేస్తున్నారనేది ఒక వాదన. ఇక్కడి నేలలను నిస్సారం చేస్తున్నారు.. ఇక్కడి వనరులను వాడుకుంటున్నారు. ఇక్కడి పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారు. అంతా కలిపి వాటిని తినే భాగ్యం మాత్రం విదేశాలకే ఉండాలన్నట్టుగా వ్యవహరిస్తున్నారు.. అని వారు వాదిస్తున్నారఇప్పుడు ఈ సుంకాలు ఆక్వా పరిశ్రమ మీద ప్రభావం చూపిస్తే.. ఆ రంగం తక్కువ నష్టాలతో బయటపడడానికి వేరే ప్రత్యామ్నాయమే లేదా? అనేది ప్రధానంగా ఆలోచించాల్సిన సంగతి. ఇతర దేశాలకు ఎగుమతులు చేసుకుంటే మాత్రమే అధిక లాభాలు దక్కుతాయా? భారతీయ మార్కెట్ ఎప్పటికీ.. తమ నాణ్యమైన రొయ్యలను కొనుగోలు చేసే శక్తితో లేదని వారు అనుకుంటున్నారా? అనేవన్నీ కూడా చర్చకు రావాల్సిన అంశాలే. ఏదిఏమైనప్పటికీ మోడీ చెప్పిన మాట నిజం. ఇతరులమీద ఆధారపడడం అనేదే మనకు అసలైన శత్రువు. రొయ్యల పరిశ్రమకు సంబంధించిన వారు కూడా స్వదేశీ మార్కెట్ ద్వారానే గరిష్టమైన లాభాలు సంపాదించుకోవడం ఎలాగో అన్వేషించగలిగిన నాడు.. ట్రంప్ కాదు కదా.. అంతకంటె బలమైన, అంతకంటె క్రూరమైన ప్రపంచ పాలకుడు మరొకడు అవతరించినా కూడా.. మనల్ని ఎలాంటి ఒత్తిడికి గురిచేయలేడు అనేది వాస్తవం.కొంచెం పచ్చిగా చెప్పుకోవాలంటే.. అక్కడ ఎమ్మె?స్ డిగ్రీ చేయడం అనేది.. అక్కడ ఉద్యోగం దొరకబుచ్చుకోవడం కోసం ఒక సాకు మాత్రమే. ప్రధాన లక్ష్యం.. సంపాదనే. ఆ క్లారిటీ అందరికీ ఉన్నది గనుకనే.. తొలినాటినుంచి సంపాదన మీద దృష్టిపెడుతూ వస్తున్నారు.ఈ క్రమంలో హెచ్?1బీ వీసా నిబంధనలు కఠినతరం చేశారు. వీసా ఫీజు రూ.లక్ష డాలర్లకు పెంచారు. తాజాగా వీసా కేటాయింపు ప్రక్రియలో ర్యాండమ్ లాటరీ వ్యవస్థను మార్చి, వేతనం, నైపుణ్యాల ఆధారంగా జారీ చేయాలని నిర్ణయించారు. ఈ మార్పులు ఫెడరల్ రిజిస్టర్లో ప్రచురితమయ్యాయి. 2027 ఆర్థిక సంవత్సరం క్యాప్ రిజిస్ట్రేషన్ నుంచి అమలవుతాయి. ఇకపై అధిక వేతనాలు పొందే నిపుణులకు ఎంపిక అవకాశాలు గణనీయంగా పెరుగుతాయిఅమెరికా కార్మిక శాఖ, హెచ్?1బీ ఉద్యోగుల వేతనాలను నాలుగు లెవల్స్గా వర్గీకరించింది.ఎంట్రీ?లెవల్ వర్కర్లు ? ర్యాండమ్ లాటరీలో ఒక్కసారి మాత్రమే పాల్గొంటారు (ఛాన్స్ 15% తగ్గుతుంది)మధ్యస్థ నైపుణ్యం ? రెండుసార్లు ఎంపిక అవకాశం (31% ఛాన్స్).అధిక నైపుణ్యం ? మూడుసార్లు ప్రవేశం (46% అవకాశం).అత్యధిక వేతనం ? నలుసార్లు లాటరీలో పాల్గొనవచ్చు ( (61% ఎంపిక ఛాన్స్).హెచ్?1బీ/హెచ్?4 అపాయింట్మెంట్ ఆలస్యాలతో భారతీయ వలసదారులు ఇబ్బంది పడుతున్నారు. చట్ట ఉల్లంఘనలకు క్రిమినల్ కేసులు, జరిమానాలు విధిస్తామని హెచ్చరించింది. ట్రంప్ పరిపాలన అక్రమ వలసలను అరికట్టి, సరిహద్దులు, పౌరుల భద్రతకు కట్టుబడి ఉందని స్పష్టం చేసింది.

# సీఎంకు మేయర్ శుభాకాంక్షలు



హైదరాబాద్ 03, జనవరి 2026:జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గారు హైదరాబాద్ లోని సీఎం గారి నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని శనివారంమర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.మహిళాశక్తికి ప్రతీక సావిత్రిబాయి పూలే:మేయర్అనంతరం మేయర్ ఫిల్మ్ నగర్ లో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతినీ పురస్కరించుకుని సావిత్రి భాయి పూలే -జ్యోతి బాపురావు పూలే నిలువెత్తు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.మహిళల విద్య కోసం సావిత్రిబాయి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. మహిళాశక్తికి ప్రతీక సావిత్రిబాయి పూలే అని మేయర్ కొనియాడారు.విద్యనే ఆయుధంగా చేసుకుని సమానత్వం కోసం పోరాడిన వారి జీవితం అందరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు.సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మేయర్ పిలుపునిచ్చారు.మహిళల విద్యకు సావిత్రీబాయి పూలే అందించిన అపారమైన కృషినీ గుర్తించివారి జయంతి రోజైన జనవరి 3వ తేదీని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకోవాలనీ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని మేయర్ అన్నారు.

# నల్గొండ జిల్లా రిజర్వాయర్లు రావాలి

## ఎస్సార్ ఎస్పీ స్టేజీ -2 కాల్వను పరిశీలించిన కవిత





తుంగతుర్తి తుంగతుర్తి, కోదాడ, సూర్యాపేట నియోజకవర్గాలకు నీళ్లు ఇచ్చే ఎస్సార్ ఎస్పీ స్టేజీ -2 కాల్వను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శనివారం పరిశీలించారు. తరువాత వెలుగుపల్లి గ్రామంలోని రుద్రమ చెరువును పరిశీలించారు.

కవిత మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాసాయుధ, విప్లవ పోరాటాలకు పెట్టింది పేరు. సాయుధ పోరాటం నాటి నుంచి ఎన్నో ఉద్యమాల్లో ఎంతో మంది అమరులయ్యారు. బండి ఎనుక బండి కట్టి అనే పాట రాసిన బండి యాదగిరి ది కూడా ఇదే జిల్లా. ఎందరో మహనీయులు పుట్టిన జిల్లా ఇది. వారందరినీ ఒకసారి స్మరించుకుందామని అన్నారు.

సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి ఎక్కడ ఆగిపోయింది? మా లాంటి సంస్థలు జిల్లా అభివృద్ధిలో ఎలాంటి పాత్ర పోషించాలన్న దానిపై దృష్టి పెట్టాం. జనం బాటలో భాగంగా స్కూల్స్, హాస్పిటల్స్, నీటి వనరులు ఎలా ఉన్నాయన్నది పరిశీలిస్తున్నాం. అర్వపల్లి మండలంలోని కేజీవీబీ స్కూల్ ను చూశాం. ఎప్పుడు వర్షాకాలం వచ్చిన సరే ఆ స్కూల్ ఫస్ట్ ఫ్లోర్ వరకు మునిగిపోతుంది. పూర్తిగా చెరువులో కట్టటంతో ఎప్పుడు నీళ్లు నిలిచి దోమల బెడద ఉంటుంది. గతేడాదిలో తుపాన్ వచ్చి స్కూల్ మునిగిపోతే కలెక్టర్ వచ్చి పరిశీలించారు కానీ ఇప్పటి వరకు ఏం చర్యలు తీసుకోలేదని అన్నారు.

ఇక రాష్ట్రంలో పంట కాల్వల మెయింటెనెన్స్ సరిగా లేదు. కాల్వల్లో కంప చెట్లు పెరిగాయి. వీటి మెయింటెనెన్స్ కోసం బీఆర్ఎస్ కానీ ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ ఒక్కపైసా విడుదల చేయలేదు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగానికి కనీసం నిధులు ఇవ్వటం లేదు. కోదాడ వరకు నీళ్లు ఇచ్చే డిస్ట్రిబ్యూటరీ కాల్వ 70 కిలోమీటర్లు ఉంటుంది. ఈ కాల్వను సరిగా మెయింటెన్ చేయటం లేదు. రుద్రమ దేవి చెరువును కూడా పరిశీలించాం. 700 ఎకరాల్లోని ఈ చెరువుకు గోదావరి నీళ్లు రావాల్సి ఉంది. కానీ కిలోమీటర్ కు పైగా డిస్ట్రిబ్యూటరీ కాల్వ తవ్వకపోవటం కారణంగా గోదావరి నీళ్లు రావటం లేదు. గత బీఆర్ఎస్ పెద్దలు ఈ చెరువును 5 టీఎంసీల రిజర్వాయర్ చేస్తామని రెండు ఎన్నికల్లో మాట ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ చెరువును లక్నవరం మాదిరిగా టూరిస్ట్ ప్లేస్ చేస్తామని మాట ఇచ్చింది. కానీ ఇప్పటి వరకు ఈ చెరువు పట్టించుకోవటం లేదని అన్నారు.

ఎస్సారెస్పీ స్టేజ్ టూ లో భాగంగా నల్గొండ జిల్లాలో రిజర్వాయర్లు రావాల్సిన అవసరం ఉంది. ఈ ప్రాంత రైతాంగానికి మేలు జరిగేలా రిజర్వాయర్లు కట్టే విధంగా ప్రభుత్వం ప్రయత్నించాలని అన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించిన కార్యనిర్వహణాధికారి



శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 08వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరుగనున్నాయి. మహాశివరాత్రి పర్వదినం ఫిబ్రవరి 15తేదీన రానున్నది. 1 1 రోజులపాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించేందుకు ఈరోజు (03.01.2026) కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, దేవస్థానం యూనిట్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి మరియు జిల్లా యంత్రాంగ సహాయ సహకారాలతో, ధర్మకర్తల మండలి సహకారంతో మహాశివరాత్రి ఏర్పాట్లన్నీ కూడా పకడ్బందీగా చేయాలన్నారు.

ఈ సందర్భంగా వివిధ విభాగాల వారీగా బ్రహ్మోత్సవ ఏర్పాట్లకు సంబంధించిన అంశాలను కూలంకుషంగా చర్చించారు. ఆయా విభాగాధిపతులకు, పర్యవేక్షకులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అన్ని విభాగాలు కూడా ఇప్పటికే రూపొందింపజేసుకున్న ప్రణాళికను అనుసరించి ఏర్పాట్లన్నీ సకాలంలో పూర్తి చేయాలన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 8న ప్రారంభమవుతున్నప్పటికీ భక్తులు ముందస్తుగానే క్షేత్రానికి చేరుకునే అవకాశం ఉందన్నారు. అందుకే శివరాత్రి పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా పనులు పూర్తి నాణ్యతతో ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా అన్ని విభాగాలు కూడా సమిష్టిగా పరస్పర సమన్వయంతో ఉత్సవ నిర్వహణలో విధులు నిర్వహించాలన్నారు. గత సంవత్సరం కంటే కూడా ఈ సంవత్సరం భక్తులరద్దీ పెరిగే అవకాశం ఉందన్నారు. అందుకే అన్నీ ఏర్పాట్లు కూడా గత సంవత్సరం కంటే కూడా అధికస్థాయిలో చేయాలన్నారు. ముఖ్యంగా గత సంవత్సరం కంటే కూడా ప్రతీచోట కూడా అవకాశం మేరకు 20 నుండి30 శాతం దాకా అదనపు ఏర్పాట్లు ఉండాలన్నారు. పాదయాత్రతో వచ్చే భక్తుల సౌకర్యార్థం నాగలూటి, పెద్దచెరువు, భీమునికొలను, కైలాసద్వారం, సాక్షిగణపతి మొదలైనచోట్ల చేయాల్సిన ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అటవీశాఖ వారి సహకారంతో నడకదారిలో వచ్చే భక్తులకు ఆయా ఏర్పాట్లను కల్పించాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. మహాశివరాత్రికి వచ్చే భక్తులు సేద తీరేందుకు ఆరుబయలు ప్రదేశాలలో విశాలమైన ప్రాంగణం ఉండేటట్లుగా పైప్పెండాల్స్, షామియానాలు మొదలైనవాటిని వీలైనంత ఎక్కువ విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలన్నారు. వీటివద్ద తగినంత విద్యుద్దీపాల ఏర్పాట్లు ఉండాలన్నారు. ముఖ్యంగా క్యూలైన్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. క్యూలైన్లన్నీ దృఢంగా ఉండేవిధంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ప్రజాసౌకర్యాలకు ( మూత్రశాలలు మరియు మరుగుదొడ్లు) అవసరమైన అన్ని మరమ్మతులు చేయించి వినియోగంలోకి వచ్చేవిధంగా తగు ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సమయంలో మంచినీటిసరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. రోజువారి నీటిసరఫరా సామర్థ్యాన్ని, బ్రహ్మోత్సవాలలో క్షేత్రానికి వచ్చే భక్తులరద్దీని బేరీజు వేసుకుంటూ తగు ముందస్తు జాగ్రత్తలో నీటిసరఫరా ఏర్పాట్లు ఉండాలన్నారు. క్షేత్రపరిధిలో అవసరమైనచోట్ల అదనపు కుళాయిలను కూడా ఏర్పాటు చేయాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పట్ల తగు ముందస్తు ఏర్పాట్లు ఉండాలన్నారు. గతంలో వలనే క్షేత్రపరిధిని జోన్లుగా, సెక్టార్లుగా విభజించి, ఎప్పటికప్పుడు చెత్తాచెదారాన్ని తొలగించే విధంగా పారిశుద్ధ్య ఏర్పాట్లు ఉండాలన్నారు. పార్కింగు ఏర్పాట్లు, సామాన్లు భద్రపరుచుగది, ట్రాఫిక్ నియంత్రణ మొదలైన అంశాలపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, భద్రతా విభాగం ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. గత సంవత్సరం కంటే కూడా

సారి అదనపు ప్రదేశాలలో పార్కింగ్ ఏర్పాట్లు ఉండాలన్నారు. పార్కింగ్ ప్రదేశాల వివరాలు స్పష్టంగా తెలిసేవిధంగా సూచికబోర్డులు అధికసంఖ్యలో ఉండాలన్నారు. అదేవిధంగా పాతాళగంగలో కూడా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. ముఖ్యంగా పాతాళగంగలో సేఫ్టీమెష్ (రక్షణ కంచె), పాతాళగంగలో మహిళలు దుస్తులు మార్చుకునేందుకు అవసరమైన గదుల ఏర్పాట్లు, పాతాళగంగమెట్లమార్గంలో అవసరమైన మరమ్మతులు మొదలైనవాటిపట్ల శ్రద్ధ కనబర్చాలన్నారు. భక్తులరద్దీకనుగుణంగా అన్నప్రసాదవితరణ ఏర్పాట్లు ఉండాలన్నారు. క్షేత్రపరిధిలో అన్నదానం చేసే స్వచ్ఛందసేవాసంస్థలకు దేవస్థానం పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. గత సంవత్సరం లడ్డు ప్రసాదాల వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సారి తగినన్నీ లడ్డు ప్రసాదాలను సిద్ధం చేసుకోవాలన్నారు.

# అసెంబ్లీని రేవంత్ ప్యాలెస్‌లా నడిపిస్తున్నారు..

## స్పీకర్‌పై గంగుల కమలాకర్ ఫైర్

## మాజీ మంత్రి గంగుల కమలాకర్



హైదరాబాద్ జనవరి 3 ;ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇన్ని అవమానాలు ఎదుర్కోలేదని మాజీ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. కిరణ్‌కుమార్ రెడ్డి అప్పట్లో స్పీకర్‌గా ఉండే అని.. ఆ తర్వాత మనోహర్ అయ్యారని.. అయినా ఉద్యమ సమయంలో ఇలాంటి అవమానాలు జరగలేదని పేర్కొన్నారు. ఇక్కడ ఉన్న సభ్యులు అందరికీ సమాన హక్కులు ఉంటాయని అప్పటి స్పీకర్ మనోహర్ తమకు సమయం ఇచ్చేదని గుర్తుచేశారు. కానీ నిన్న అసెంబ్లీలో స్పీకర్ తీరు బాధాకరమని అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇలా నిర్బంధం చేయలేదని.. మా గొంతు నొక్కలేదని గంగుల కమలాకర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాలిపోయిన మోటార్లు, ఎండిపోయిన పంటలను అసెంబ్లీకి తీసుకొనిపోయామని గుర్తుచేశారు. పక్షపాత వైఖరితో ఉండకండి అని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు హితవు పలికారు. మీ వ్యవహార శైలిని మార్చుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రికి ఎలాంటి హక్కు ఉంటుందో అందే అందరు సభ్యులకు ఉంటుందని తెలిపారు. మా హక్కుల కోసమే మాట్లాడామని చెప్పారు.నిన్న అసెంబ్లీలో గిల్లికజ్జాలు పెట్టుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి చూశాడని గంగుల కమలాకర్ అన్నారు. మమ్మల్ని తిట్టేందుకే సభకు వచ్చాడని, కడుపునిండా తిట్టి వెళ్లాడని విమర్శించారు. ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి రెండు గంటలు మాట్లాడతాడా అని ప్రశ్నించారు. అసెంబ్లీలో ఎజెండా కూడా పొద్దున రెండుగంటలకు ఇస్తారా అని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకంపై మాట్లాడటానికి నేను, జగదీశ్ రెడ్డి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వమని చెప్పడమేంటని స్పీకర్‌పై గంగుల కమలాకర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రికి మేం భజన చేయాలా అని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అసెంబ్లీ హుందాగా నడిచిందని తెలిపారు. గత స్పీకర్ ప్రతిపక్షాలకు తగినంత సమయం ఇచ్చేవారని గుర్తుచేశారు. ప్రస్తుత స్పీకర్ బీఆర్ఎస్ సభ్యుల గొంత నొక్కేందుకు పనిచేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీని గాంధీ భవన్‌లా, రేవంత్ ప్యాలెస్‌లా నడిపిస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి భజన చేసేందుకు అసెంబ్లీకి వెళ్లాలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్, సీఎం సభ సంప్రదాయాలను తుంగలో తొక్కుతున్నారని అన్నారు.

# దశాబ్దకాలం తర్వాత తెలంగాణలో దక్కిన విజయం ఇది

### స్థానిక సంస్థల్లో మీరు వేసిన అడుగు చాలా పెద్దది
### పంచాయతీల నుంచి మన అభివృద్ధి ప్రస్థానం మొదలుపెడదాం
### తెలంగాణకు బలమైన యువ నాయకత్వం అవసరం ఉంది
### మీ విజయం బలమైన మార్పుకి నాంది కావాలి



తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులతో సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్“తెలంగాణ ప్రజలకు కొత్త నాయకత్వం కావాలి. పంచాయతీల నుంచి మన అభివృద్ధి ప్రస్థానం మొదలుపెడదాం. సర్పంచులు, వార్డు మెంబర్లుగా విజయం సాధించి.. మీరంతా చాలా పెద్ద అడుగు వేశారు. ఎంత పెద్ద ప్రయాణం అయినా ఒక్క అడుగుతోనే మొదలు పెడతాం. ఈ రోజు మీరు వేసిన అడుగు సరికొత్త మార్పుకు నాంది కావాలని కోరుకుంటున్నా”ని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పోటీ చేసిన సంఖ్యలో 50 శాతం విజయం సాధించడం అభినందనీయమన్నారు. జనసేన పార్టీ మద్దతుదారులుగా విజయం సాధించిన ప్రతి ఒక్కరూ మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. శనివారం కొండగట్టు పర్యటనలో భాగంగా ఇటీవల తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున సర్పంచులు, వార్డు మెంబర్లుగా విజయం సాధించిన అభ్యర్థులు, బరిలోకి దిగిన అభ్యర్థులతో సమావేశమయ్యారు. పార్టీ నుంచి గెలుపొందిన ప్రతి అభ్యర్థికి పేరు పేరునా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ “తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరఫున విజయం సాధించారు. మీరు మొదలుపెట్టిన ప్రయాణం కీలకమైనది. నేను పార్టీ పెట్టడానికి నాలో చైతన్యం నింపింది, నాకు ధైర్యం ఇచ్చింది తెలంగాణ నేల. నాకు తెలంగాణ పోరాట స్ఫూర్తి అంటే చాలా ఇష్టం. నేను ఇక్కడి నుంచి ఏమీ ఆశించడం లేదు. మన దేశం, మన తెలుగు నేలకు జనసేన పార్టీ తరఫున చేయగలిగిన సేవ కలిసికట్టుగా చేద్దాం. తెలంగాణలో పుట్టిన పార్టీ మనది. ఇక్కడ ప్రజలకు అండగా నిలుద్దాం.

# జిల్లాలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల, జనవరి 03 (ప్రజాబలం ప్రతినిధి)**మున్సిపల్ ఓటర్ జాబితాలో తప్పుల సవరణ విషయంలో సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో ఇటీవల విడుదల చేసిన ఓటర్ జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఆయా మున్సిపల్ కమిషనర్ల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆయా మున్సిపాలిటీల పరిధిలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా ఇంటి నంబర్ల ప్రతిపాదికన మున్సిపల్ కార్యాలయాల నోటీస్ బోర్డు పైన ప్రచురితం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎవరికైనా తమ ఓటు తమ ఇంటి నంబర్ కు అనుగుణంగా కాకుండా వేరే వార్డు లో పడినట్టైతే, వారు ఆక్షేపణలు ఆయా మున్సిపల్ కార్యాలయములో ఈ నెల తొమ్మిదవ తేదీలోగా లిఖిత పూర్వకంగా ఆయా మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లలో ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే ఆయా వార్డులకు సంబంధించిన ఓటర్ జాబితా అక్కడ అందుబాటులో ఉంటుందని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు ఇవే అంశాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి శనివారం హాజరయ్యారు.

# ‘అందరికీ విషంపెట్టి చంపెయ్ పీడ పోతది’

### వంటమనిషికి ఫోన్‌చేసిన హాస్టల్ వార్డెన్ కిషన్ నాయక్
### వెంటనే రియాక్ట్ అయిన జిల్లా కలెక్టర్.. హాస్టల్ వార్డెన్ సస్పెండ్



**సంగారెడ్డి జనవరి 3** గురుకుల పాఠశాలలో విద్యార్థులను తల్లీతండ్రీ అన్నీ తానై చూసుకోవాల్సిన హాస్టల్ వార్డెన్ ఒక వీధి రౌడీలా ప్రవర్తించారు. హాస్టల్‌లో వసతులు సరిగా లేవని విద్యార్థులు రోడ్డెక్కడంతో అతను ఆగ్రహం వ్యక్తంచేశాడు. వంటమనిషికి ఫోన్‌చేసి విద్యార్థులను దూషించాడు. అంతేగాక ‘అందరికీ విషంపెట్టి చంపెయ్ పీడ పోతది’ అని వ్యాఖ్యానించాడు. ఆ మాటలకు సంబంధించిన వీడియో వైరల్ అయ్యింది.సంగారెడ్డి జిల్లాలోని సిర్గాపూర్ ఎస్సీ గురుకుల పాఠశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే రియాక్ట్ అయ్యారు. హాస్టల్ వార్డెన్ కిషన్ నాయక్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశారు. కాగా గడిచిన 10 రోజులుగా హాస్టల్‌లో కరెంట్ లేదని, వార్డెన్‌ను అడిగితే తాగివచ్చి బూతులు తిడుతున్నాడని విద్యార్థులు ఇటీవల రోడ్డుపై బైఠాయించారు. దాంతో తనపైనే ఫిర్యాదు చేస్తారా అంటూ కోపంతో పిల్లలను బూతులు తిట్టాడు.‘అందరికీ విషం పెట్టి చంపేయ్ పీడ పోతది’ అంటూ వంట మనిషికి ఫోన్‌చేసి చెప్పాడు. అందుకు సంబంధించిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దాంతో విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లింది. కలెక్టర్ వెంటనే వార్డెన్ కిషన్ నాయక్‌ను విధుల నుంచి తొలగించారు.

# ఆరేళ్ల చిన్నారిపై ఇద్దరు వ్యక్తులు అత్యాచారం..హత్య



లక్నో జనవరి 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఆరేళ్ల చిన్నారిపై ఇద్దరు వ్యక్తులు అత్యాచారం చేసిన సంఘటన ఉత్తర్ ప్రదేశ్ లోని బులందర్ షహార్ లో చోటుచేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం.. చిన్నారి ఇంటి దాబా పై ఆడుకునేందుకు వెళ్లగా వారి ఇంటిపై అద్దెకుండే రాజ్, కశ్యప్ చిన్నారిపై అత్యచారం చేసి ఆపై దాబాపై నుంచి తోసేశారు. ఈ ఘటనలో చిన్నారి తీవ్రంగా గాయపడింది. అది గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం బాలికను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించింది. స్థానికుల సమాచారం మేరకు ఘటనస్థలికి చేరుకున్న పోలీసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఇద్దరు నిందుతుల కోసం వెతకగా నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో ఉన్నట్లు తెలిసింది. అక్కడకు వెళ్లిన పోలీసులపై నిందుతులు కాల్పులు జరిపారు. పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో నిందితులిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు.ఆ తర్వాత నిందుతులను అరెస్ట్ చేసి చికిత్సం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# అన్వేష్ మీద దేశం ద్రోహం కేసు నమోదు చేయాలి: రాజు నే




హైద్వేరాబాద్ జనవరి 3 );హిందూ దేవి దేవతలను కించపరిచేలా హిందూ దేవాలయాలను కూలగొట్టాలని హిందూ మతాన్ని నాశనం చేయాలని మాట్లాడిన యూట్యూబర్ నా అన్వేషణ అవినాష్ పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని , కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో తెలంగాణ ఉద్యమకారుడు బిజెపి రాష్ట్ర నాయకులు రాజు నేత పిర్యాదు చేసారు. అనంతరం రాజు నేత మాట్లాడుతూ ఇలాంటి దేశ ద్రోహులు 100 కోట్ల మందికి పైగా ఉన్న హిందువుల మనోభావాలను కించపరిచేలా, రెచ్చగొట్టేలా హిందువులంతా దొంగలని హిందువులు రేపిస్టులని మాట్లాడుతూ పబ్బం గడుపుతున్నాడని... విదేశాలలో ఉంటూ మన దేశ గడ్డ మీద పుట్టి పెరిగి మన దేశపు సొమ్ము తింటూ అబద్దాలను ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని కచ్చితంగా తగిన రీతిలో సమాధానం ఉంటుందని అన్నారు.ఫిర్యాదు చేసిన వారిలో బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎనుగంటి రాజు నేత, హైకోర్టు అడ్వకేట్ రాము, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ, బొమ్మరాసపల్లి సర్పంచ్ చెరుకు తిరుపతమ్మ, వెంకటయ్య, జగన్ చారి తదితరులు ఉన్నారు.

# పశ్చిమ ప్రాంత మహిళ సాధికారత ఆదోని జిల్లాతోనే

## 26వ రోజు కొనసాగిన రిలే దీక్షలు




ఎమ్మిగనూరు పట్టణంలో లోనే వైఎస్ఆర్ సర్కిల్లో ఆదోని జిల్లా సాధనకై జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 26వ రోజుకు చేరుకున్నాయి దీక్షకు సంఘీభావంగా మాల మహానాడు మహిళా నాయకులు శాంతమ్మ పార్వతమ్మ లక్ష్మమ్మ ఉరుకుందమ్మా లక్ష్మి సావిత్రి దీక్షలో కూర్చోవడం జరిగింది ఈ సందర్భంగా వారు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన అనంతరం దీక్షను కొనసాగించడం జరిగింది ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ కరువు వలసలకు విలువైన పశ్చిమ ప్రాంత మహిళ అభివృద్ధి సాధికారత జరగాలంటే అది కేవలం ఆదోని జిల్లా తోనే సాధ్యం అని వారు ఉద్ఘటించారు ఆదోని జిల్లా ఈ ఏర్పడితేనే మహిళల అక్షరాస్యత శాతం పెరిగి బాల్యవివాహాలు సైతం తగ్గి ముఖ్యంగా గ్రామీణ మహిళలకు సుగ్గి భారం తగ్గుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు కనుక కూటమి ప్రభుత్వం స్పందించి వెంటనే ఆదోనిని జిల్లా చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గణేష్ ఉదయ్ ఖాజా కృష్ణ అఫ్రిది రఘు బతకన్నా సత్యన్నా ప్రసాద్ సత్యనారాయణ రెడ్డి ఇతర జేఏసీ నాయకులు పాల్గొన్నారు

# బెజవాడ కోకాపేటగా కానూరు

విజయవాడ, జనవరి 3, విజయవాడ శివారు ప్రాంతాలైన కానూరు, పోరంకి ప్రాంతాలు భవిష్యత్తులో కోకాపేట స్థాయికి ఎదుగుతాయన్న అంచనాలు రియల్ ఎస్టేట్ వర్గాలు వేస్తున్నాయి. కానూరు, పోరంకి, తాడిగడప వంటి ప్రాంతాలు ఇప్పుడు ఇన్వెస్టర్ల హాట్ ఫేవరెట్‌గా మారాయి. రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో వేగం పెరగడం, ప్రభుత్వం మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టడంతో ఈ ప్రాంతాల్లో భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.త్వరలోనే ఇక్కడ భారీ ఆకాశహర్మ్యాలు, వాణిజ్య సముదాయాలు వెలుస్తాయన్న అంచనాలతో రియల్ ఎస్టేట్ రంగం కొత్త ఉత్సాహంతో కనిపిస్తోంది. ఇలాంటి అంచనాలు రావడానికి ప్రధాన కారణం ఇక్కడి అద్భుతమైన కనెక్టివిటీ. అమరావతి రాజధాని నగరానికి నేరుగా అనుసంధానించేలా నిర్మిస్తున్న వెస్ట్ బైపాస్ రోడ్డు కీలకంగా మారింది. దీనివల్ల విజయవాడ నగరంతో సంబంధం లేకుండా నేరుగా రాజధాని ప్రాంతానికి, అటు గుంటూరుకు చేరుకునే సౌలభ్యం కలగనుంది.కాస్త ఆలస్యం అయినా మరో రెండేళ్లలో గ్రేటర్ విజయవాడ ప్రతిపాదన కూడా కార్యరూపం దాలుస్తుండటంతో, భవిష్యత్తులో ఇక్కడ అత్యున్నత స్థాయి మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని భా?స్తున్నారు. ఈ అంచనాల ఫలితంగానే గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ ప్రాంతాల్లో ల్యాండ్ డీల్స్ సంఖ్య పెరిగింది. ప్రధాన రోడ్లకు సమీపంలో ఉన్న స్థలాల ధరలు కోట్లలో పలుకుతున్నాయి. గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, లగ్జరీ అపార్ట్‌మెంట్‌ల నిర్మాణం ఊపందుకుంది. బహుళ జాతీయ సంస్థలు తమ కార్యాలయాల కోసం ఇక్కడ స్థలాలను అన్వేషిస్తుండటంతో, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కూడా పెద్ద ఎత్తున భూములను సమీకరిస్తున్నారు.

# ఏపీకి ఆర్థిక కష్టాలు

విజయవాడ, జనవరి 3, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి రోజురోజుకీ కఠినంగా మారుతోందన్న అభిప్రాయం బలపడుతోంది. 2014 జూన్ 2 న రాష్ట్ర విభజన జరిగినప్పటినుంచి ఇప్పటివరకు పూర్తిస్థాయిలో ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడలేకపోయిందన్నది వాస్తవం. రాజకీయంగా తీవ్రమైన పోటీ ఉండటంతో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీలు అనేక ఉచిత హామీలు ఇస్తూ వచ్చాయి. అదే సమయంలో ఆదాయ వనరులు బలపడకపోవడం రాష్ట్ర ఖజానాపై తీవ్ర ఒత్తిడిని తీసుకొచ్చింది.
విభజన సమయంలోనే ఏపీ భారీ రెవెన్యూ లోటుతో ప్రారంభమైంది. కాగ్ నివేదిక ప్రకారం 2014?15 ఆర్థిక సంవత్సరంలోనే దాదాపు 24,194 కోట్ల రూపాయల లోటు నమోదైంది. ఆ తర్వాత ఆదాయాన్ని తెచ్చే హైదరాబాద్ వంటి మహానగరం లేకపోవడంతో లోటు క్రమంగా పెరుగుతూ వచ్చింది. సంవత్సరానికోసారి ఆదాయానికి, ఖర్చులకు మధ్య అంతరం పెరిగి చివరకు సాధారణ పరిపాలనా అవసరాలకే రుణాలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందిఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం రెండో దశ జీఎస్టీ సంస్కరణల పేరుతో ఈ ఏడాది అక్టోబర్ నుంచి కొత్త స్లాబులు అమల్లోకి తీసుకొచ్చింది. మధ్యతరగతి, దిగువ తరగతికి ఊరట కలిగించాలన్న ఉద్దేశంతో అనేక వస్తువులను జీఎస్టీ పరిధి నుంచి మినహాయించారు. దీని వల్ల రాష్ట్రాలకు వచ్చే ఆదాయం తగ్గిపోయింది. ఏపీకి సుమారు ఎనిమిది వేల కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లుతుందన్న అంచనాలు అప్పుడే వినిపించాయి. కానీ వాస్తవంగా చూస్తే ఈ ప్రభావం మరింత తీవ్రంగా కనిపిస్తోందని అధికారులు చెబుతున్నారు.గణాంకాలు పరిశీలిస్తే గత ఏడాది అక్టోబర్‌లో జీఎస్టీ ద్వారా రాష్ట్రానికి 2,777 కోట్ల రూపాయలు ఆదాయం రాగా, ఈ ఏడాది అదే నెలలో అది స్పష్టంగా తగ్గింది. అలాగే గత ఏడాది నవంబర్ లో 2,827 కోట్ల రూపాయలు వచ్చిన చోట ఈ ఏడాది నవంబర్‌లో కేవలం 2,697 కోట్ల రూపాయలకే పరిమితమైంది. అంటే సుమారు నాలుగు శాతం కంటే ఎక్కువగా ఆదాయం తగ్గినట్టు లెక్కలు చెబుతున్నాయి.జీఎస్టీ వల్ల రాష్ట్రాలకు వచ్చిన నష్టాన్ని కేంద్రం ఏదో రూపంలో భర్తీ చేయాల్సి ఉన్నా, ఆ దిశగా స్పష్టమైన చర్యలు కనిపించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీకి ఈ దెబ్బ ఎక్కువగా తగిలిందని విశ్లేషకులు అంటున్నారు. గత పదకొండేళ్లలో పరిశ్రమలు, సేవారంగం పెద్దగా ఆదాయాన్ని తీసుకురాలేకపోయాయి. ఇప్పటికీ వ్యవసాయ రంగంపైనే ఎక్కువగా ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది.ఇదే సమయంలో ప్రభుత్వంపై ఖర్చుల భారం భారీగా పెరిగింది. సామాజిక పెన్షన్లను నాలుగు వేల రూపాయలకు పెంచి సుమారు 65 లక్షల మందికి చెల్లిస్తున్నారు. ఉచిత బస్సు సౌకర్యం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, రైతులకు అన్నదాతా సుఖీభవ వంటి పథకాలు అమల్లో ఉన్నాయి. వీటితో పాటు ఇతర హామీలు కూడా ఉన్నాయి. ఆదాయం తగ్గి, ఖర్చులు పెరగడంతో అప్పులపై ఆధారపడక తప్పడం లేదు. అమరావతి రాజధాని అభివృద్ధి కోసం కూడా రుణాలు తీసుకోవాల్సి వస్తోంది. మొత్తం మీద రాష్ట్ర ఆర్థిక స్థితి ఆందోళనకరంగా ఉందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఏపీ ఆర్థిక పరిస్థితిని క్రమబద్ధీకరించడానికి ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి.

# వల్లభనేని వంశీ మళ్లీ గాయబ్...

విజయవాడ, జనవరి 3 సామాన్యుడికి కేసులు, కోర్టులు అంటే భయం. ఎందుకంటే మంచి భవిష్యత్తు పోతుంది.. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతాయి. కానీ రాజకీయ పార్టీల నేతలకు అలా కాదు. వారికి కేసులు అనేవి కామన్. జైలు జీవితం అనేది సర్వసాధారణం. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ పరారీ అయినట్లు వార్తలు వస్తున్నాయి.. ఓ కేసు విషయంలో ఆయనకు అరెస్టు తప్పదని ప్రచారం నడుస్తోంది. తన కార్యాలయం వద్ద ఆందోళన చేసిన టిడిపి కార్యకర్త పై దాడి చేశారన్న ఫిర్యాదు పై ఆయనను అరెస్టు చేస్తారని ప్రచారం నడుస్తోంది. అయితే ఇప్పుడు ఆయనతో పాటు అనుచరులు సైతం అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి.
అయితే అందులో ఎంత నిజం ఉందో చూడాలి.2019లో తెలుగుదేశం పార్టీ నుంచి గెలిచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఫిరాయించారు వల్లభనేని వంశీ మోహన్. ఆ సమయంలో ఆయన కేవలం చంద్రబాబుతో పాటు లోకేష్ పై విరుచుకు పడడానికే అన్నట్టు ఉండేవారు. కేవలం దానికోసమే ఆయనను వైసీపీలోకి రప్పించినట్లు అప్పట్లో వ్యవహారం నడిచేది. నోటికి ఎంత వస్తే అంత మాట అనేవారు వల్లభనేని వంశీ మోహన్. ఒకానొక దశలో చంద్రబాబు సతీమణి కోసం కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారు. అయితే దీనిపై స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యారు లోకేష్. రెడ్ బుక్ లో అందరి పేర్లు రాస్తున్నానని.. తప్పకుండా అందరిపై చర్యలు ఉంటాయని అప్పట్లో హెచ్చరించారు. కానీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వల్లభనేని వంశీ మోహన్ విషయంలో పెద్దగా కలుగ చేసుకోలేదు. అయితే వైసీపీ హయాంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడి జరిగింది. అప్పటి కేసును ఉపసంహరించుకోవాలని కోరుతూ కార్యాలయంలో పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్ పై ఒత్తిడి చేశారు వల్లభనేని వంశీ మోహన్. బాధితుడు ఫిర్యాదుతో ఆ కేసు మళ్లీ మొదలైంది. అలా ఒక్కో కేసు వల్లభనేని వంశీ మోహన్ మెడకు చుట్టుకుంది. దాదాపు 5 నెలలకు పైగా రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు వల్లభనేని వంశీ మోహన్. పలుమార్లు జైలులో అస్వస్థతకు కూడా గురయ్యారు. అయితే బెయిల్ పై బయటకు వచ్చిన ఆయన అనారోగ్యానికి గురి కావడంతో కొద్దిరోజుల పాటు విశ్రాంతి తీసుకున్నారు. ఇటీవల రాజకీయ పరామర్శలు చేస్తున్నారు. పొలిటికల్ గా యాక్టివ్ అవుతున్నారు.అయితే ఇప్పుడు మరోసారి వల్లభనేని వంశీ అరెస్ట్ జరుగుతుందని ప్రచారం నడిచింది. కూటమి అధికారంలోకి వచ్చిన కొత్తలో తెలుగుదేశం పార్టీ ఒక నిరసన కార్యక్రమం చేసింది. వల్లభనేని వంశీ మోహన్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసిన ఓ టిడిపి కార్యకర్తపై అనుచరులతో దాడి చేయించారన్నది ఆయనపై వచ్చిన అభియోగం. ఎప్పుడో నెలల కిందట వచ్చిన ఫిర్యాదు పై ఇప్పుడు పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణకు సిద్ధపడ్డారు. దీంతో వల్లభనేని వంశీ మోహన్ తో పాటు ఆయన అనుచరులు కనిపించకుండా మానేశారు. అప్పటినుంచి వల్లభనేని వంశీ మోహన్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు ప్రచారం జరిగింది. కానీ ఆయన ముందస్తు బెయిల్ కోసం అలా చేసి ఉంటారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒకసారి కేసులు ఎదుర్కొని బెయిల్ పై బయటకు వచ్చాక అంత ఈజీగా మళ్లీ జీవితం ఉండదని చెబుతున్నారు. ఎందుకంటే అంతకు ముందు కేసుల్లో బెయిల్ తీర్పులను ఆధారంగా చేసుకుని న్యాయపరంగా ఉపశమనం పొందే అవకాశం ఉంటుంది. కేవలం కోర్టు నుంచి వచ్చే ఆదేశాల కోసం ఎదురు చూస్తారే తప్ప అజ్ఞాతంలోకి వెళ్లారన్నది మెజారిటీ విశ్లేషకుల అభిప్రాయం. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి

## ఫారిన్ టూరులో టీడీపీ నేతలు

గుంటూరు జనవరి 3 ఎంత పెద్దవారికైనా వారికంటూ ఒక కుటుంబం, జీవితం ఉంటుంది. అది కాదనలేని సత్యం కూడా. అయితే ప్రజా జీవితంలో ఉన్నవారు కుటుంబాలతో ఎక్కువ సమయం గడపలేరు. రాజకీయ పార్టీల అధినేతలు, ప్రభుత్వ అధినేతలు క్షణం తీరిక లేకుండా గడుపుతుంటారు. అటువంటివారు కుటుంబాలతో గడిపేది చాలా తక్కువ సమయం. అందుకే ఏడాదికి ఒకసారి.. ఆరు నెలలకు ఒకసారి కుటుంబాలతో ప్రశాంతంగా గడిపేందుకు విదేశాలకు వెళుతుంటారు. ఎందుకంటే రాష్ట్రంలో ఉన్న ఏదో ఒక కార్యక్రమం ఉండనే ఉంటుంది. అయితే తాజాగా ఏపీ సీఎం చంద్రబాబు కుటుంబ సమేతంగా విదేశాలకు వెళ్లారు. దానిపై రాజకీయ ప్రత్యర్థులు నెగిటివ్ ప్రచారం చేస్తున్నారు. అది ఒక తప్పుగా చిత్రీకరిస్తున్నారు. అయితే ఈ విషయంలో మీడియా అతిగా ప్రచారం చేస్తోంది. సోషల్ మీడియా అయితే లేనిపోని ప్రచారం చేస్తూ ఉంది.తెలుగు మీడియాలో ప్రాధాన్యతాంశాలు ఎప్పుడూ మారిపోతూ ఉంటాయి. ఒకసారి వారికి తప్పుగా అనిపిస్తుంది.. మరోసారి అదే ఒప్పుగా అనిపిస్తుంది. చంద్రబాబు తన కుటుంబంతో కలిసి విదేశాలకు వెళ్లారు. అంతకుముందే లోకేష్ తన భార్య, కుమారుడితో కలిసి విదేశాలకు వెళ్లారు. ప్రైవేట్ కార్యక్రమాల పేరిట తన కార్యాలయం నుంచి ఒక షెడ్యూల్ ప్రకటన విడుదల చేశారు. సీఎం చంద్రబాబు, ఆయన భార్య భువనేశ్వరి తో కలిసి ఆలస్యంగా బయలుదేరి విదేశాలకు వెళ్లారు. ఇప్పుడు కూడా విదేశీ పర్యటన అంటూ క్లారిటీ ఇచ్చారు. సీఎంవో నుంచి ప్రకటన కూడా వచ్చింది. అయితే దీనిని రాజకీయం చేయాలని చూస్తోంది ఒక సెక్షన్ ఆఫ్ మీడియా. అందులో ఏం తప్పు ఉందని మరో సెక్షన్ ఆఫ్ మీడియా చెబుతుండడం విశేషం. అయితే గతంలో జగన్ సీఎంగా ఉన్నప్పుడు విదేశీ పర్యటనలకు వెళితే ఇదే మీడియా వ్యతిరేకించేది. అదే మీడియా మద్దతుగా ప్రచారం చేసేది. కానీ ఇప్పుడు రివర్స్ గా మారింది. ఎందుకంటే రాజకీయ ప్రాధాన్యత అంశాలు మారాయి కాబట్టి.ఏ రంగంలోనైనా బిజీగా ఉంటే వారు కొంత బడలిక తీర్చుకునేందుకు కుటుంబాలతో సహా పర్యటనలకు వెళుతుంటారు. కొంతమంది ఆలయాలను సందర్శిస్తారు. మరికొందరు పర్యాటక ప్రాంతాలకు వెళ్తారు. అలా వెళ్లిన క్రమంలో కొంత ప్రశాంతత లభిస్తుంది అన్నది వాస్తవం. ఈ రాష్ట్రానికి ముఖ్య మంత్రి అయితే కుటుంబంతో గడపకూడదా? ఈ రాష్ట్ర మంత్రి అయితే వ్యక్తిగత పర్యటనలకు వెళ్ళకూడదా? అలానే అన్నట్టు ఉంది మీడియా ప్రవర్తన. మీడియా హౌస్ లో పనిచేసేవారు, అధినేతలు వ్యక్తిగత పర్యటనలకు వెళ్ళరా? అనే ప్రశ్న కూడా వినిపిస్తుంది. దైనందిన జీవితంలో బిజీగా ఉండే ప్రతి ఒక్కరూ ప్రశాంతత కోసం వ్యక్తిగత పర్యటనలకు వెళ్లడం సహజం. దానిని భూతద్దంలో చూపడం మాత్రం అసహజం.

# రాయలసీమ జిల్లాలకు మహర్ధశ

తిరుపతి, జనవరి 3, దేశంలో రెండు కీలక జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం ఆమోదం తెలిపింది. మహారాష్ట్రలో నాసిక్-సోలాపూర్-అక్కల్‌కోట్ వరకు రూ.19,142 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ నిర్మాణం, ఒడిశాలో ఔఊ-326 విస్తరణ ఈ ప్రాజెక్టులలో ఉన్నాయి. ఈ కారిడార్లు ఏపీతో అనుసంధానం కానున్నాయి. ఈ కారిడార్ వల్ల రాయలసీమ జిల్లాల నుంచి మహారాష్ట్ర నగరాలకు రవాణా సమయం గణనీయంగా తగ్గుతుంది. పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అంటున్నారు..దేశంలో 2 కీలకమైన జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. రూ.20,668 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ ప్రాజెక్టును చేపడుతుంది. కేంద్రం ఆమోదించిన ఈ రెండు ప్రాజెక్టుల్లో ఒకటి మహారాష్ట్రలోని నాసిక్-సోలాపూర్-అక్కల్‌కోట్ వరకు రూ.19,142 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ నిర్మాణం. మరొకటి ఒడిశాలోని ఔఊ-326 (మోహన-కోరాపుట్)ను రూ.1,526 కోట్లతో విస్తరణ. ఈ మెగా ప్రాజెక్టుల ద్వారా ఆంధ్రప్రదేశ్ కూడా అనుసంధానం కానుందిఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్‌ను సోలాపూర్ వద్ద ప్రస్తుతం నిర్మిస్తున్న సోలాపూర్-చెన్నై 4 వరుసల నేషనల్ హైవేతో అనుసంధానిస్తారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ వల్ల రాయలసీమ జిల్లాల నుంచి మహారాష్ట్రలోని ముఖ్య పట్టణాలైన ముంబై, పుణే, నాసిక్ నగరాలకు రవాణా సమయం గణనీయంగా తగ్గుతుంది. అలాగే, ఏపీలోని పారిశ్రామిక హబ్‌లైన ఓర్వకల్లు, కొప్పర్తికి సరుకు రవాణా మెరుగుపడుతుంది. సోలాపూర్-చెన్నై రోడ్డు కర్ణాటకలోని కోస్గి, రాయచూరు, తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాతో పాటుగా ఏపీలోని కర్నూలు, నంద్యాల, కడప, రేణిగుంట మీదుగా తమిళనాడులోని చెన్నై పోర్టుకు చేరుకుంటుంది.ఈ రెండు కారిడార్‌లు అనుసంధానమైతే కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్‌లలో స్థాపించే వివిధ పరిశ్రమలు ఉత్పత్తి చేసే సరుకు రవాణాకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పశ్చిమాది రాష్ట్రాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులకు కూడా ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. సోలాపూర్-చెన్నై హైవేలో భాగంగా కర్నూలు జిల్లాలోని తుంగభద్ర, హంద్రీ నదులపై భారీ బ్రిడ్జిల నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఈ కారిడార్ల ద్వారా పశ్చిమ, దక్షిణాది రాష్ట్రాల అనుసంధానం కానున్నాయి. దీని వల్ల కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్‌లలో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చే అవకాశం ఉంది.ఈ కారిడార్ల ద్వారా రాయలసీమలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి. ప్రస్తుతం కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి, అనంతపురం జిల్లాల ప్రజలు సోలాపూర్ వెళ్లాలంటే, హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి వస్తోంది. సోలాపూర్-చెన్నై హైవే నిర్మాణం పూర్తయితే కర్నూలు, మహబూబ్‌నగర్, రాయచూరు మీదుగా సోలాపూర్ చేరుకోవచ్చు. దీని వల్ల కర్నూలు నుంచి సోలాపూర్‌కు దాదాపు 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది.మరోవైపు, ఒడిశాలోని ఔఊ-326 రోడ్డును 206 కి.మీ. మేర విస్తరించడానికి కేంద్రం రూ.1,526 కోట్లు కేటాయించింది. దీని వల్ల మోహన-కోరాపుట్ నుంచి రాయ్‌పూర్-విశాఖపట్నం కారిడార్‌కు అనుసంధానం ఏర్పడుతుంది. దీనివల్ల ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి విశాఖపట్నం పోర్టుకు సరుకు రవాణా వేగంగా జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు మహారాష్ట్రతో పాటు తెలుగు రాష్ట్రాలకు జీవనాడిలాంటివని, ఉపాధి అవకాశాలు ఎంతగానో మెరుగుపడతాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.దేశంలో 2 కీలకమైన జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. రూ.20,668 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ ప్రాజెక్టును చేపడుతుంది. కేంద్రం ఆమోదించిన ఈ రెండు ప్రాజెక్టుల్లో మహారాష్ట్రలోని నాసిక్-సోలాపూర్-అక్కల్‌కోట్ వరకు రూ.19,142 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ నిర్మాణం ఒకటి కాగా.. ఒడిశాలోని ఔఊ-326 (మోహన-కోరాపుట్)ను రూ.1,526 కోట్లతో విస్తరణ ఈ ప్రాజెక్టులలో ఉన్నాయి. ఈ మెగా ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్ కూడా అనుసంధానం కానుంది.ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్‌ను.. సోలాపూర్ వద్ద ప్రస్తుతం నిర్మిస్తున్న సోలాపూర్-చెన్నై 4 వరుసల నేషనల్ హైవేతో అనుసంధానిస్తారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ వల్ల రాయలసీమ జిల్లాల నుంచి మహారాష్ట్రలోని ముఖ్య పట్టణాలైన ముంబై, పుణే, నాసిక్ నగరాలకు రవాణా సమయం గణనీయంగా తగ్గుతుంది. అలాగే, ఏపీలోని పారిశ్రామిక హబ్‌లైన ఓర్వకల్లు, కొప్పర్తికి సరుకు రవాణా మెరుగుపడుతుంది. సోలాపూర్-చెన్నై రోడ్డు కర్ణాటకలోని కోస్గి, రాయచూరు, తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాతో పాటుగా ఏపీలోని కర్నూలు, నంద్యాల, కడప, రేణిగుంట మీదుగా తమిళనాడులోని చెన్నై పోర్టుకు చేరుకుంటుంది.ఈ రెండు కారిడార్‌లు అనుసంధానమైతే కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్‌లలో స్థాపించే వివిధ పరిశ్రమలు ఉత్పత్తి చేసే సరుకు రవాణాకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పశ్చిమాది రాష్ట్రాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులకు కూడా ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. సోలాపూర్-చెన్నై హైవేలో భాగంగా కర్నూలు జిల్లాలోని తుంగభద్ర, హంద్రీ నదులపై భారీ బ్రిడ్జిల నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఈ కారిడార్ల ద్వారా.. పశ్చిమ, దక్షిణాది రాష్ట్రాల అనుసంధానం కానున్నాయి. దీని వల్ల కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్‌లలో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చే అవకాశం ఉంది.ఈ కారిడార్ల ద్వారా రాయలసీమలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి. ప్రస్తుతం కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి, అనంతపురం జిల్లా ప్రజలు.. సోలాపూర్ వెళ్లాలంటే.. హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి వస్తోంది. సోలాపూర్-చెన్నై హైవే నిర్మాణం పూర్తయితే కర్నూలు, మహబూబ్‌నగర్, రాయచూరు మీదుగా సోలాపూర్ చేరుకోవచ్చు. దీని వల్ల కర్నూలు నుంచి సోలాపూర్‌కు దాదాపు 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది.మరోవైపు, ఒడిశాలోని ఔఊ-326 రోడ్డును 206 కి.మీ. మేర విస్తరించడానికి కేంద్రం రూ.1,526 కోట్లు కేటాయించింది. దీని వల్ల మోహన-కోరాపుట్ నుంచి రాయ్‌పూర్-విశాఖపట్నం కారిడార్‌కు అనుసంధానం ఏర్పడుతుంది. దీనివల్ల ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి విశాఖపట్నం పోర్టుకు సరుకు రవాణా వేగంగా జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు మహారాష్ట్రతో పాటు తెలుగు రాష్ట్రాలకు జీవనాడిలాంటివని, ఉపాధి అవకాశాలు ఎంతగానో మెరుగుపడతాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

# కాపు నేతలకు గాలం

కాకినాడ, జనవరి 3 ఏపీలో రాజకీయాలు విచిత్రంగా మారుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పటినుంచి పార్టీలు వ్యూహరచన చేస్తున్నాయి. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా గెలవాలని భావిస్తోంది. ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచి క్యాష్ చేసుకోవాలని చూస్తోంది. సామాజిక వర్గాలను తెరపైకి తెచ్చి మరోసారి విజయం అందుకోవాలని భావిస్తోంది. కానీ అది అంత సులువుగా దక్కేలా లేదు. ఎందుకంటే 2014 నుంచి 2024 వరకు వైసిపి చేపట్టిన ఈ ఫార్ములా ఆ పార్టీకి వర్కౌట్ అయింది. కానీ ఇప్పుడు ఎంత మాత్రం అది సాధ్యమయ్యే అవకాశం లేదు.

కుల సమీకరణల ద్వారా రాజకీయం చేస్తామంటే కుదిరే పని కూడా కాదు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ను దృష్టిలో పెట్టుకొని కాపు సామాజిక వర్గంపై జగన్మోహన్ రెడ్డి ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. గతం మాదిరిగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అనే నినాదం పక్కకు వెళ్లిపోయినట్లు సమాచారం.వాస్తవానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంప్రదాయ ఓటు బ్యాంక్ అనేది రెడ్డి సామాజిక వర్గంతో పాటు ఎస్సీ సామాజిక వర్గాలే ఉండేవి. 2014 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలబడడానికి కారణం ఆ రెండు సామాజిక వర్గాలు మాత్రమే. రాయలసీమలో రెడ్డి సామాజిక వర్గ ప్రాబల్యం ఉన్న ప్రాంతం కావడంతో అక్కడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిలబడగలిగింది. ఎస్సీలతో పాటు ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాల్లో గెలవగలిగింది వైయస్సార్ కాంగ్రెస్. అయితే 2019 ఎన్నికల్లో ఆ రెండు సామాజిక వర్గాలు స్టాండ్ అయ్యాయి. ఆపై మిగతా సామాజిక వర్గాలు సహకరించాయి. దీంతో అంతులేని, అద్భుత విజయం సొంతం చేసుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ 2024 ఎన్నికలు వచ్చేసరికి బీసీ నామస్మరణ చేశారు జగన్మోహన్ రెడ్డి. ఎలాగూ సంప్రదాయ ఓటు బ్యాంకు ఉంటుందని భావించి అలా చేశారు. కానీ రాజకీయంతో పాటు ఆర్థికంగా ఏమాత్రం సహకారం అందకపోవడంతో రెడ్డి సామాజిక వర్గం మౌనం దాల్చింది. ఎస్సీ సామాజిక వర్గ ఓట్లు చీలిపోయి దారుణ పరాజయం ఎదురైంది.ఇప్పుడు కూడా కుల సమీకరణల ద్వారా రాజకీయాలు చేయాలని చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. పవన్ కళ్యాణ్ వెంట కాపు సామాజిక వర్గం ఉందన్న ఆలోచనతో ముద్రగడ పద్మనాభం, చేగొండి హరి రామ జోగయ్య, వంగవీటి మోహన్ రంగా వంటి కుటుంబాలను ఆకర్షించాలని చూస్తున్నారు. ఇప్పటికే ముద్రగడ ఫ్యామిలీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంది. చేగొండి హరి రామ జోగయ్య వైసీపీకి అనుకూలంగా పావులు కదుపుతున్నారు. వంగవీటి మోహన్ రంగా కుమార్తె ఆశ కిరణ్ ను వైసీపీలోకి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే పేరు మోసిన కుటుంబాలు వైసీపీలోకి వస్తే చాలదు. క్షేత్రస్థాయిలో కాపు సామాజిక వర్గంలో ఆశలు చిగురించే ప్రయత్నాలు జరగాలి. వారి సమస్యల పట్ల జగన్మోహన్ రెడ్డి స్పందించాలి.

అంతేతప్ప ప్రముఖుల కుటుంబాలను కాపుల్లో చేర్చితే ఎంత మాత్రం వర్కౌట్ కాదు. 2014లో టిడిపి గెలిచిన తర్వాత ముద్రగడ పద్మనాభం కాపు రిజర్వేషన్ ఉద్యమం లేవనెత్తారు. ఆ సమయంలో కాపులు టిడిపి పట్ల ఆగ్రహంతో ఉండేవారు.
అలా వారు వైసిపి వైపు వెళ్లారు. కానీ ఆ పోరాటం చేసిన ముద్రగడ పద్మనాభం 2024 ఎన్నికలకు ముందు వైసీపీలో చేరారు. కానీ ఆ పార్టీని నమ్మలేదు కాపులు. ఇప్పుడు కూడా కాపు ప్రముఖులను నమ్ముకుంటే కంటే.. కాపుల కోసం చేసే ప్రయత్నాలతో పాటు ప్రకటనలు, పోరాటాల వారికి ఆకట్టుకునేలా చేస్తాయి. ఇక తేల్చుకోవాల్సింది జగన్మోహన్ రెడ్డి మాత్రమే.

# సిద్ధప్పకు కొత్త సెగ

బెంగళూరు, జనవరి 3, (న్యూస్ పల్స్) కర్ణాటక రాజధానిలో యలహంక సమీపంలోని కోగిలు లేఅవుట్ కూల్చివేతలు ఇప్పుడు రాజకీయ రణరంగంగా మారింది. ప్రభుత్వ భూముల్లో దశాబ్దాలుగా వెలసిన ఆక్రమణలను తొలగించాలని ఒకవైపు కోర్టులు, పౌర సమాజం ఒత్తిడి తెస్తుంటే.. మరోవైపు అక్కడ నివసిస్తున్న భారీ ముస్లిం మైనారిటీ వర్గాల ఓటు బ్యాంకును కాపాడుకోవాల్సిన సంకట స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం చిక్కుకుంది.కోగిలు లేఅవుట్‌లో సుమారు 20-30 ఏళ్ల క్రితం ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మించిన వందలాది ఇళ్లను తొలగించడానికి అధికారులు సిద్ధమయ్యారు. అయితే, ఆక్రమణదారులకు ప్రత్యామ్నాయ వసతి లేదా పునరావాసం కల్పించాలన్న ప్రభుత్వ నిర్ణయం కొత్త వివాదానికి తెరలేపింది. అక్రమంగా భూమిని ఆక్రమించిన వారికి ప్రభుత్వ ఖర్చుతో ఇళ్లు కట్టించి ఇవ్వడం ఏంటని అన్ని వర్గాల నుంచి ప్రశ్నలు వస్తున్నాయి. ఆక్రమణదారుల్లో అధిక శాతం ముస్లింలు ఉన్నందుకే ప్రజాధనం ధారబోస్తున్నారని బీజేపీ ఆరోపిస్తోంది.కాంగ్రెస్ పార్టీకి సంప్రదాయకంగా అండగా ఉండే ముస్లిం ఓటు బ్యాంకు ఇక్కడ కీలకంగా మారింది. ఒకవేళ కఠినంగా వ్యవహరించి ఇళ్లను కూల్చివేస్తే ఆ వర్గంలో తీవ్ర వ్యతిరేకత వస్తుందని, అది రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపుతుందని ప్రభుత్వం భయపడుతోంది. కొంత మొత్తం కూల్చివేతలతో తీవ్ర ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోంది. కాంగ్రెస్ హైకమాండ్ కూడా అసహనం వ్యక్తం చేసింది.

# టీడీపీ గూటికి ఆమంచి..

ఒంగోలు, జనవరి 3, రాష్ట్ర రాజకీయాల్లో ప్రకాశం జిల్లా ది ప్రత్యేక స్థానం. ఎందుకంటే ఇక్కడ రాజకీయ సమీకరణలు ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి. మిగతా జిల్లాలకు ఈ జిల్లా విరుద్ధంగా ఉంటుంది. 2019 ఎన్నికల్లో వైసీపీ ప్రభంజనంలో సైతం రెండు స్థానాలను టిడిపికి ఇచ్చింది. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభంజనంలో సైతం ఈ జిల్లాలో రెండు చోట్ల వైసీపీ అభ్యర్థులు గెలిచారు. ఎక్కువగా ఇండిపెండెంట్ లు గెలిచిన జిల్లాగా కూడా గుర్తింపు ఉంది. ఇక్కడ పార్టీలతో పాటు నేతలకు సైతం ప్రజల్లో మంచి గుర్తింపు ఉంటుంది. అటువంటి వారిలో ఆమంచి కృష్ణమోహన్ ఒకరు. ప్రస్తుతం ఆయన కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. కానీ యాక్టివ్ గా లేరు. ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ప్రచారం జరిగింది. ప్రకాశం జిల్లాలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి నుంచి ఆయనకు పిలుపు వచ్చినట్లు టాక్ నడిచింది. కానీ అనూహ్యంగా ఓ టిడిపి ఎమ్మెల్యే ఆయనను కలిశారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు ఆమంచి కృష్ణమోహన్ ను కలిసి చర్చించడం ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో ఆమంచి కృష్ణమోహన్ తెలుగుదేశం పార్టీలో చేరుతారని ప్రచారం మొదలైంది. మొన్నటి ఎన్నికల్లో ఆమంచి కృష్ణమోహన్ కాంగ్రెస్ అభ్యర్థిగా చీరాల నుంచి పోటీ చేశారు. చివరి నిమిషంలో జగన్మోహన్ రెడ్డి ఆయనకు టికెట్ ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గణనీయమైన ఓట్లు సొంతం చేసుకున్నారు. మొన్నటి ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక ఓట్లు దక్కించుకుంది ఆమంచి కృష్ణమోహన్ మాత్రమే కాంగ్రెస్ పార్టీ నుంచి. అయితే ఒకానొక దశలో ఆయన జనసేనలో చేరుతారని ప్రచారం జరిగింది కానీ.. కూటమి పార్టీల నుంచి సానుకూలత రాకపోవడంతో ఆయన కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లాల్సి వచ్చింది. అయితే ఇప్పుడు ప్రకాశం జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇబ్బందికర పరిస్థితుల్లో ఉంది. అందుకే జగన్మోహన్ రెడ్డి నుంచి పిలుపు వచ్చినట్లు తెలుస్తోంది. కానీ ఇంతలో టిడిపి ఎమ్మెల్యే చర్చలు జరపడం మాత్రం కొత్త ప్రచారం మొదలైంది. 2009లో మాజీ ముఖ్యమంత్రి రోశయ్య ప్రోత్సాహంతో చీరాల టికెట్ దక్కించుకున్నారు ఆమంచి కృష్ణమోహన్. ఒక సాధారణ జడ్పీటీసి గా ఉన్న ఆయన ఏకంగా ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావంతో ఆ పార్టీ వెంట అడుగులు వేశారు. కానీ జగన్మోహన్ రెడ్డి 2014 ఎన్నికల్లో ఆయనకు టిక్కెట్ ఇవ్వలేదు. దీంతో ఇండిపెండెంట్గా పోటీ చేసి విజయం సాధించారు ఆమంచి కృష్ణమోహన్. అలా తెలుగుదేశం పార్టీకి దగ్గరయ్యారు. అనుబంధ సభ్యుడిగా కొనసాగారు. కానీ 2019 ఎన్నికలకు ముందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ అభ్యర్థిగా చీరాల నుంచి పోటీ చేసి ఓడిపోయారు కరణం బలరాం చేతిలో. అయితే టిడిపి నుంచి గెలిచిన బలరాం కొద్ది రోజులకే వైసీపీలోకి ఫిరాయించారు. దీంతో చీరాలలో కరణం వర్సెస్ ఆమంచి అన్నట్టు పరిస్థితి మారింది. చివరకు జగన్మోహన్ రెడ్డి కరణం బలరాం వైపు మొగ్గు చూపారు. ఆయన కుమారుడు వెంకటేష్ కు టికెట్ ఇచ్చారు. ఆ నిర్ణయాన్ని విభేదించి పార్టీకి గుడ్ బై చెప్పారు ఆమంచి కృష్ణమోహన్. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. అయితే ఇప్పుడు ఆమంచి కృష్ణమోహన్ టిడిపిలో చేరేందుకు నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం నడుస్తోంది. అయితే నిన్నటి వరకు వైసిపి అని ప్రచారం జరిగింది. కానీ టిడిపి వైపు వెళ్లి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని ఆమంచి చూస్తున్నారు. మరి టిడిపి హై కమాండ్ ఆయనకు ఎలాంటి హామీ ఇచ్చిందో చూడాలి.

## ఖమ్మం జిల్లాలో కాలువలోకి దూసుకెళ్లిన స్కూల్ బస్సు, 40 మందికి పైగా విద్యార్థులకు గాయాలు




ఖమ్మం పెనుబల్లి మండలం గణేష్‌పాడు గ్రామ సమీపంలో శుక్రవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. దాదాపు 100 మంది విద్యార్థులతో వెళ్తున్న స్కూల్ బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో సుమారు 40 మందికి పైగా విద్యార్థులు గాయపడగా, పలువురికి తీవ్ర గాయాలు అయినట్లు సమాచారం.వేంసూరు మండలం మద్దులగూడెంలో ఉన్న వివేకానంద విద్యాలయం నుంచి విద్యార్థులతో బయల్దేరిన ఈ స్కూల్ బస్సు.. గణేష్‌పాడు, ఎల్ఎస్ బంజర్, కెఎం బంజర్, మర్లకుంట, ముత్తుగూడెం గ్రామాలకు చెందిన విద్యార్థులను వారి ఇళ్లకు దింపుతూ వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. స్థానిక ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, గణేష్‌పాడు గ్రామ శివారులోకి రాగానే డ్రైవర్ బస్సును అతి వేగంగా నడపడంతో వాహనం నియంత్రణ కోల్పోయి కాలువలోకి పల్టీ కొట్టింది.ప్రమాదం జరిగిన వెంటనే బస్సులో అరుపులు, కేకలు వినిపించడంతో చుట్టుపక్కల గ్రామస్తులు సంఘటనా స్థలానికి పరుగులు తీశారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఏ బంజార్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అదే సమయంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా అక్కడికి చేరుకుని తీవ్ర ఆందోళనకు గురయ్యారు. బస్సులో చిక్కుకున్న విద్యార్థులను స్థానికుల సహకారంతో బయటకు తీసి అంబులెన్సులు, ప్రైవేట్ వాహనాల ద్వారా పెనుబల్లి, అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా తిరువూరులోని ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ ప్రమాదంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించారు. ఘటనపై విచారణ జరిపిన ఆయన, సబ్ కలెక్టర్, ఏసీపీతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. గాయపడిన విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదానికి కారణమైన అంశాలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో గణేష్‌పాడు పరిసర ప్రాంతాల్లో తీవ్ర కలకలం నెలకొనగా, విద్యార్థుల భద్రతపై మరింత కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### ప్రపంచంలోని అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన

# శాస్త్రీయ వాది, మేధావి లూయిస్ బ్రెయిలీ

## -నేడు ఆయన జయంతి...ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం

ప్రపంచంలోని అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన శాస్త్రీయ వాది, మేధావి లూయిస్ బ్రెయిలీ.. ఆయన ఫ్రాన్స్ దేశంలో పారిస్ నగరానికి 20 మైళ్ళ దూరంలోనున్న మారుమూలలో నున్నటువంటి రాన క్రూవె గ్రామంలో మౌనిక్ సైమన్ దంపతులకు జనవరి 4, 1809లో జన్మించారు. దారిద్ర్య రేఖకు మైళ్ళ దూరంలోనున్న నిరుపేద కుటుంబం, మౌనిక్ సైమన్ దంపతులకు ముగ్గురు సంతానంలో చివరి వాడే లూయిస్ బ్రెయిలీ. మౌనిక్ సైమన్ దంపతులు వృత్తిరీత్యా చర్మకారులు. లెదర్ ఉపయోగించి జీన్లు, రకాల సామాగ్రి తయారుచేసి చుట్టుపక్క ఊళ్లల్లో అమ్ముకుంటూ పోషణ సాగించేవారు. లూయిస్ బ్రెయిలీ చాలా చురుకైనవాడు.

మూడు సంవత్సరాల వయసున్నప్పుడే వాళ్ళ అన్న పుస్తకాలు చదివేవాడు. తన తండ్రితో ఒక రోజు గుర్రపు జీన్లు తయారుచేసుకునే వాళ్ళ షాపుకు వెళ్ళాడు. అక్కడున్న పదునైన చువ్వ, కత్తులతో తండ్రిని అనుకరిస్తున్నాడు. తండ్రి కూడా పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఈసారి మాత్రం పదునైన కత్తి నాన్నను అనుకరిస్తూ ఉన్న క్రమంలోనే ఎగిరి వచ్చి ఒక కంటిలో గుచ్చుకుంది. స్థానిక హాస్పిటల్‌లో వైద్యునికి తల్లిదండ్రులు చూపించారు.

బీదరికం కారణంగా మంచి వైద్యం అందిచ లేకపోవడంతో కంటిచూపు మొత్తం పోయింది. మొదట ప్రమాదానికి గురైన కన్ను కొంత కాలానికే ఇన్‌ఫెక్షన్ అయి రెండవ కంటిచూపు తన 5వ ఏట పూర్తిగా కోల్పోయి అంధత్వానికి దారితీసింది.

అందరిలాగానే తన కొడుకు చదువుకోవాలనే ఆశయంతో మౌనిక్ సైమన్ దంపతులు లూయిస్ బ్రెయిలిని అక్క అన్నతో పాటుగా వారి గ్రామంలో నున్న పాఠశాలకు పంపించారు. ఆ పాఠశాలలో బ్రెయిలీ కనబరిచిన అద్భుత ప్రతిభను గమనించిన తన తండ్రి చెక్కపై మేకుల అక్షరాల రూపంలో బిగించి వాటిని తాకడం ద్వారా బ్రెయిలీకి అక్షర జ్ఞానం కలిగించాడు. చదువుకోవాలనే పట్టుదలను తన తెలివితేటల్ని చూసి ఉపాధ్యాయులే ఆశ్చర్యానికి గురైయ్యేవారు. ప్రపంచంలో మొదటగా 1784లో వాలంటీన్ హవే చేత ప్రారంభం అయిన అంధుల పాఠశాలలో పుస్తకాలు అన్నీ కాగితంపై మేకులతో ఉబ్బెత్తుగా చేసి అంధులు తడిమడం ద్వారా గుర్తుపట్టేట్లు చేసి విద్యాబోధన చేసేవారు. ఈ పుస్తకాలు పెద్దగా బరువుగా ఖరీదైనవిగా ఉండడంవల్ల వీటి ద్వారా విద్యాభ్యాసం సాధ్యపడేది కాదు. దీనితో సంతృప్తి చెందనటువంటి లూయిస్ బ్రెయిలి 1821లో చార్లెస్ బార్ బెరియన్ అను సైన్యాధికారి రూపొందించినటువంటి పాఠశాలలో రహస్య డీకోడ్ భాష ద్వారా సైనికులకు 12 చుక్కలతో మాత్రమే శిక్షణను ఇచ్చేవాడు. బార్ బెరియన్ పాఠశాలలో చేరి 12 చుక్కల లిపితో కొంత కాలం చదువుకొనసాగింది. దానితో సంతృప్తి చెందకుండా దానిపై అనేక పరిశోధనలు చేయడం ప్రారంభించాడు. దాదాపు 11 సంవత్సరాల పరిశోధనల అనంతరం 1832లో అభివృద్ధి చెందిన సరళ పద్ధతిలో చుక్కల లిపిని కనుగొన్నాడు. ఈ లిపికి బ్రెయిలి పేరు మీదగానే నామకరణం చేయడం మూలంగా బ్రెయిలీ లిపి అని పేరు వచ్చింది. లూయిస్ బ్రెయిలీ మేధాశక్తికి బహుమతిగా నేషనల్ స్కూల్ ఫర్ ది బ్లైండ్ నందు ప్రొఫెసర్ పోస్టుకు 1833లో ఎంపికయ్యారు. లూయిస్ బ్రెయిలి విద్యార్థులకు హిస్టరి, ఆల్‌జీబ్రా, చరిత్ర పాఠ్యాంశాలు బోధించేవారు. 1831లో 6 చుక్కల లిపిని కనుగొన్నప్పటికి కూడా ప్రశాంతంగా ఉండకుండా నిరంతరం శ్రమిస్తూ 1839లో సున్నితమైన సులభతరమైన డెకాపాయింట్ అను కొత్త పద్ధతిని ఉపయోగించి పేపరుపై రంధ్రాలు సులభంగా చేసే పద్ధతిని కనిపెట్టి బ్రెయిలీ లిపిని అభివృద్ధి పరిచాడు. లూయిస్ మంచి సంగీత విధ్వాంసుడు. ఇతను 1834 - 1839 వరకు ఫ్రాన్స్ దేశంలోనున్న చర్చిల్లో సంగీత ప్రదర్శనలు ఇచ్చేవాడు. వాలంటీన్ హవే చనిపోయిన తర్వాత అనంతరం వచ్చిన అంధుల పాఠశాల ప్రిన్సిపల్‌గా వచ్చినటువంటి డాక్టర్ అలెగ్జాండర్ ఫ్రాన్సిస్, లూయి?సను చరిత్ర పుస్తకాన్ని మొత్తం బ్రెయిలి లిపిలోకి అనువాదం చేసినందుకు తన ఉద్యోగం నుంచి తీసేసాడు. లూయిస్ బ్రెయిలీ కనిపెట్టిన లిపి ప్రస్తుతమున్న కంప్యూటర్ భాషకు వీలుగా రూపొందించబడిందంటేనే లూయిస్ బ్రెయిలీ ముందు చూపు ఎంతో అర్థమవుతుంది. బ్రెయిలీ లిపి కనుగొనబడిన తర్వాత సమాచార రంగంలో అంధులకు విప్లవాత్మకమైన మార్పు వచ్చింది. లూయిస్ బ్రెయిలీ చనిపోయిన తర్వాత ఆయన గొప్పతనాన్ని గుర్తించిన ప్రపంచ దేశాలు తన పేరు మీద పోస్టల్ స్టాంపులు, కరెన్సీ విద్యా సంస్థలకు, పట్టణాలకు పేర్లను పెట్టుకుంటున్నాయి.

మన దేశంలో రెండు రూపాయల కాయిన్‌ను, యుఎ?సఎ ఒక డాలరును, ఫ్రాన్స్, జర్మనీ ప్రపంచ వ్యాపితంగా చెల్లుబాటయ్యే పోస్టల్ స్టాంపును విడుదల చేసింది. మానసిక సామర్థ్యానికి వైకల్యం అడ్డుకాదని ఆత్మవిశ్వాసం ఉంటే ఏదైనా సాధించవచ్చునని అంధుడై అంధుల కోసం ప్రస్తుతం ఉన్న కంప్యూటర్ పరిజ్ఞానానికి అనుకూలంగా చిన్ననాటి నుంచి అనారోగ్యం సమస్యలతో బాధపడుతున్న లూయి?సను ట్యుబరిక్యులోస్ అను మహమ్మారి వ్యాధి పట్టిపీడించడంతో 1852లో తన సొంత గ్రామం అయిన క్రూవెలో ప్రాణాలు విడిచాడు. లూయిస్ బ్రెయిలీ చనిపోయిన రెండు సంవత్సరాల అనంతరం లిపి ప్రాచుర్యంలోకి వచ్చింది. యూరోప్‌లో 1873 అనంతరం లిపి విస్తరించింది

# పోలీసులకు ఐ బొమ్మ రవి చుక్కలు



హైదరాబాద్, జనవరి 3, తప్పు చేసి అడ్డంగా దొరికినా.. బొంకి బయటకు రావొచ్చనే ప్లాన్ వేశాడో, లేక ఆధారాలు లేకుండా వీళ్లేం చేస్తారని ఫిక్స్ అయ్యాడో.. మొత్తానికి ఐబొమ్మ రవి తాజాగా మాట్లాడుతున్న తీరు, బాడీ లాంగ్వేజ్ చూస్తున్నవాళ్లంతా షాక్ అవుతున్నారు. తప్పు చేసి పశ్చాత్తాపం కనిపిస్తుందని అంతా అనుకుంటే , తప్పే చేయకుండా మీ ఓవర్ యాక్షన్ ఏంటన్నట్లుగా మీడియా ప్రశ్నలకు రివర్స్‌లో సమాధానాలిస్తున్నాడు ఐబొమ్మ కేసులో పోలీసు విచారణ ఎదుర్కొంటున్న నిందితుడు రవి.విచారణలో భాగంగా పోలీసులు ఏ ప్రశ్నలు అడిగినా తడుముకోకుండా సమాధానం చెబుతున్న ఐబొమ్మ రవి, అడిగిన ప్రశ్నలు మళ్లీ అడిగితే మాత్రం కళ్లు ఉరిమి చూస్తున్నాడట. పైరసీ గుట్టు బయటపడ్డాక , సినీ ప్రముఖులను సైతం ఈ కేసులో ఇరికించడానికి విశ్వప్రయత్నాలు చేసినట్లుగా తెలుస్తోంది. సైబర్ క్రైమ్ డీసీపి ఆధ్వర్యంలో 12రోజులపాటు నిందితుడు రవిని విచారించిన పోలీసులు , రవి ఇచ్చే సమాధానాలకు షాకవ్వాల్సి వస్తోందట. మాటలు మార్చి మార్చి మాట్లాడుతూ, చివరకు పరిచయం ఉన్న స్నేహితులు, బంధువులను సైతం మీరెవరు , ఇప్పుడే చూస్తున్నా అంటూ వింత సమాధానాలతో నట విశ్వరూపం చూపిస్తున్నాడట.ఐబొమ్మ వెబ్ సైట్ ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించిన రవి, వెబ్ సైట్స్ పోటీ విపరీతంగా పెరగడంతో , వాటి నుండి తట్టుకునేందుకు పట్టుకోండి చూద్దామంటూ ఫేక్ పోస్టర్ ను క్రియేట్ చేసి, పోలీసులకు సవాలు విరిసినట్లుగా తెలుస్తోంది. సినీ రంగానికి చెందిన కొందరు ప్రముఖులు, బయటి వ్యక్తులతో కలిసి ఇదంతా చేస్తున్నారని నమ్మించే ప్రయత్నం చేసినట్లుగా విచారణలో వెలుగు చూసినట్లు సమాచారం. వీ ఆర్ ఇన్ఫో టెక్ పేరుతో ఐబొమ్మ, బప్పం టీవీలను వెబ్ సైట్ లను రిజిస్టర్ చేసినట్లు గుర్తించిన పోలీసులు ,ఇప్పటికే ఆయా కంపెనీలకు మెయిల్ పంపి అదనపు సమాచారం సేకరిస్తున్నారు. తాను పైరసీ సినిమాలు వెబ్ సైట్ లో పెట్టలేదని, కేవలం ఆయా డొమైన్లకు సర్వీసు మాత్రమే ఇచ్చానంటూ తాజాగా కొత్త రాగం అందుకున్నాడుఐబొమ్మ రవి విచారణలో వ్యవహరిస్తున్న తీరుతో పోలీసులు సైతం ఆశ్చర్యపోతున్నాడు. తనతో కలిసి రూమ్ లో ఉన్న స్నేహితులను సైతం గుర్తించడంలో వీర లెవిల్ లో నటిస్తున్నాడు. రవి స్నేహితులైన అంజయ్య, ప్రహ్లాద్, కాళీ ప్రసాద్ కు మాయమాటలు చెప్పి ,వారి వద్ద ఆధార్ ,పాన్ కార్డులను తీసుకుని ,వాటిని మార్చి నకిలీ పత్రాలు సంపాదించడం, ఫోర్జరీ సంతకాలు చేయడం చేసేవాడు. ఇలా తన పేరు క్రైమ్ సీన్ లో లేకుండా చేసేందుకు అవసరమైన అన్ని అడ్డదారులు తొక్కాడు. ప్రాణ స్నేహితుడైన ప్రహ్లాద్ ను పోలీసులు చూపిస్తే , ఇదే మొదటి సారి చూస్తున్నా, అతనెవరో నాకు తెలియదంటూ బుకాయిస్తున్నాడు. అంతేకాదు ఏకంగా పోలీసులకు సైతం తాను నేరం చేశాననే రుజువుందా, నడిపింది ఐబొమ్మ అనే ఆధారాలు ఉంటే చూపండి అంటూ అడ్డదిడ్డంగా వాదిస్తున్నాడట.

# తమిళనాడులోకి సీబీఐ

చెన్నై, జనవరి 3, (న్యూస్ పల్స్) బీజేపీ వచ్చే ముందు సీబీఐ, ఐటీ, ఈడీ వస్తాయని కొంత మంది సెటైర్లు వేస్తూ ఉంటారు. తమిళనాడులో ఈడీ, ఐటీ చాలా కాలంగా ఉన్నాయి. తాజాగా సీబీఐ రంగంలోకి దిగింది. మిగతా రెండు డీఎంకే నేతల సంగతి చూసుకుంటే..సీబీఐ మాత్రం విజయ్ ను గురిపెట్టింది. కానీ అది రాజకీయ సమీకరణాల ఆధారంగానే ఉండనుంది.తమిళనాట రాజకీయ అరంగేట్రం చేసిన దళపతి విజయ్‌కు ఆదిలోనే భారీ సవాలు ఎదురవుతోంది. కరూర్ జిల్లాలో సెప్టెంబర్ 2025లో జరిగిన 'టీవీకే' బహిరంగ సభలో చోటుచేసుకున్న తొక్కిసలాట సంఘటనపై సీబీఐ తన విచారణను వేగవంతం చేసింది. ఈ దుర్ఘటనలో సుమారు 41 మంది మరణించడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ క్రమంలో ఇప్పటికే పార్టీ ముఖ్య నేతలను విచారించిన సీబీఐ, త్వరలోనే స్వయంగా విజయ్‌ను కూడా ప్రశ్నించే అవకాశం ఉందన్న వార్తలు తమిళనాట రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నాయిగత ఏడాది సెప్టెంబర్ 27న కరూర్ జిల్లాలో విజయ్ నిర్వహించిన భారీ రాజకీయ ర్యాలీలో ఊహించిన దానికంటే ఎక్కువ మంది అభిమానులు తరలివచ్చారు. కేవలం 10 వేల మందికి అనుమతి తీసుకున్న సభకు దాదాపు 25 వేల మందికి పైగా రావడం, సరైన రక్షణ చర్యలు లేకపోవడం వల్లే ఈ భారీ తొక్కిసలాట జరిగిందని పోలీసుల ప్రాథమిక నివేదిక పేర్కొంది. అయితే, ఇది తమ పార్టీ ఎదుగుదలను ఓర్వలేక అధికార పక్షం చేసిన కుట్ర అని టీవీకే ఆరోపించింది. సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఈ కేసును నిష్పక్షపాతంగా విచారించాలని సుప్రీంకోర్టు స్వయంగా సీబీఐకి అప్పగించిందిఈ కేసులో భాగంగా తాజాగా టీవీకే పార్టీ జనరల్ సెక్రటరీ బస్సీ ఆనంద్, జాయింట్ సెక్రటరీ నిర్మల్ కుమార్ , కరూర్ జిల్లా కార్యదర్శులను సీబీఐ ఢిల్లీలో మూడు రోజుల పాటు సుదీర్ఘంగా విచారించింది. సభ నిర్వహణలో వైఫల్యాలు, సీసీటీవీ ఫుటేజ్ , వాలంటీర్ల బాధ్యతపై అధికారులు ఆరా తీశారు. అధికారుల వద్ద ఉన్న సమాచారం ప్రకారం, సభకు విజయ్ రావడంలో జరిగిన జాప్యం వల్ల అభిమానులు అసహనానికి లోనై ముందుకు రావడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని భావిస్తున్నారు.విచారణ ముగింపు దశకు చేరుకున్న తరుణంలో, ఈవెంట్ ఆర్గనైజర్‌గా, పార్టీ అధ్యక్షుడిగా విజయ్ బాధ్యతను కూడా సీబీఐ పరిశీలిస్తోంది. పార్టీ నేతల వాంగ్మూలాల ఆధారంగా విజయ్‌కు కూడా సమన్లు జారీ చేసే అవకాశం ఉందనే ఊహాగానాలు గట్టిగా వినిపిస్తున్నాయి. అయితే విజయ్ రాజకీయ వ్యూహాన్ని బట్టి సీబీఐ చర్యలు ఉంటాయని భావిస్తున్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా పెట్టుకున్న విజయ్ ముందు ముందు బీజేపీ గండాన్ని దాటాల్సి ఉంది

## మాజీ మంత్రి జోగు రామన్న అరెస్టు

అదిలాబాద్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సోయా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంపీ, ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడికి మాజీ మంత్రి జోగు రామన్న ప్రయత్నించారు. పోలీసులు జోగు రామన్నను అడ్డుకొని బలవంతంగా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ శ్రేణులకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. జోగు రామన్న పోలీస్ స్టేషన్ వద్ద సృహ కోల్పోయారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు పోలీస్ స్టేషన్ ఎదుటే నిరసనకు దిగారు.

# తెలంగాణలో తగ్గిన రిజిస్ట్రేషన్లు

హైదరాబాద్, జనవరి 3, తెలంగాణ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని ఆదుకోవడానికి మార్కెట్ విలువల పెంపును నిలిపివేసినా, ఆ రంగం ఇంకా గడ్డు పరిస్థితుల్లోనే ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో (డిసెంబర్ వరకు) గత ఏడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్ల సంఖ్య సుమారు 50,000 తగ్గింది. గత ఏడాది 13 లక్షల డాక్యుమెంట్లు నమోదు కాగా... ఈసారి 12.50 లక్షలకే పరిమితమయ్యాయి. అయితే... రిజిస్ట్రేషన్లు తగ్గినా ఆదాయం రూ. 11,100 కోట్లకు పెరగడం విశేషం. హోమ్ లోన్ల కోసం రైతులు ఆస్తి విలువను ఎక్కువగా చూపడమే దీనికి కారణం.

అయినప్పటికీ, ప్రభుత్వం నిర్దేశించుకున్న రూ. 19,100 కోట్ల వార్షిక ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడం ప్రస్తుతం అధికారులకు పెద్ద సవాలుగా మారింది.

తెలంగాణ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని తిరిగి బలోపేతం చేసేందుకు మార్కెట్ విలువల సవరణను తాత్కాలికంగా నిలిపివేయడం.. బిల్డర్లలో మనోధైర్యాన్ని నింపేలా సానుకూల నిర్ణయాలు తీసుకోవడం వంటి అనేక చర్యలు చేపట్టింది. అయినప్పటికీ.. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం ఇంకా సంక్షోభం నుండి పూర్తిగా బయటపడలేదని రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ డిపార్ట్ మెంట్ తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో (డిసెంబర్ వరకు) ఆస్తుల రిజిస్ట్రేషన్ల సంఖ్య ఆందోళనకరంగా తగ్గింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది సుమారు 50,000 రిజిస్ట్రేషన్స్ తక్కువగా నమోదయ్యాయి. గత ఏడాది డిసెంబర్ నాటికి 13 లక్షల డాక్యుమెంట్లు నమోదు కాగా.. ఈసారి ఆ సంఖ్య 12.50 లక్షలకు పడిపోయింది. ఇందులో నివాస, వాణిజ్య ప్రాంతాల రిజిస్ట్రేషన్లతో పాటు వివాహ నమోదులు, మ్యుటేషన్లు కూడా ఉన్నాయి.రిజిస్ట్రేషన్ల సంఖ్య తగ్గినప్పటికీ.. ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో స్వల్ప పెరుగుదల కనిపిస్తోంది. గత ఏడాది ఇదే సమయానికి రూ. 10,500 కోట్ల ఆదాయం రాగా.. ఈ ఏడాది రూ. 11,100 కోట్లు సమకూరాయి. అయితే.. ప్రభుత్వం నిర్దేశించుకున్న రూ. 19,100 కోట్ల భారీ ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడం ఇప్పుడు క్లిష్టంగా మారింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మొత్తం రూ. 14,230 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ప్రస్తుత లక్ష్యాన్ని చేరుకోవాలంటే మిగిలిన మూడు నెలల్లో సుమారు రూ. 7,800 కోట్లు వసూలు చేయాల్సి ఉంటుంది.. ఇది దాదాపు అసాధ్యమని అధికారులు భావిస్తున్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్, మే, సెప్టెంబర్ , నవంబర్ నెలల్లో మాత్రమే రిజిస్ట్రేషన్లు ఆశాజనకంగా సాగాయి. మిగిలిన నెలల్లో వృద్ధి మందగించిందని సర్వేలు చెబుతున్నాయి. ముఖ్యంగా డిసెంబర్ నెలను 'పేలవమైన పనితీరు' ఉన్న నెలగా అధికారులు పేర్కొన్నారు. గత ఏడాది డిసెంబర్‌లో 1.15 లక్షల రిజిస్ట్రేషన్లు జరగ్గా.. ఈ ఏడాది కేవలం 1 లక్ష మాత్రమే నమోదయ్యాయి. దీనికి భిన్నంగా జూలై 2024లో 2 లక్షల రిజిస్ట్రేషన్లు జరగ్గా.. జూలై 2025లో అవి 1.65 లక్షలకు తగ్గిపోయాయి.అమ్మకాలు తగ్గినా ఆదాయం పెరగడానికి ప్రధానంగా రెండు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి.. ప్రస్తుతం కొనుగోలుదారులు ఎక్కువగా బ్యాంకు రుణాల పై ఆధారపడుతున్నారు.

ఎక్కువ లోన్ పొందడం కోసం ఆస్తి విలువను ఎక్కువగా చూపిస్తూ రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. మరో కారణం ఏంటంటే.. హైదరాబాద్ , దాని చుట్టుపక్కల జిల్లాల్లో భూముల ధరలు విపరీతంగా పెరగడం వల్ల.. ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో ఎక్కువ విలువకే రిజిస్ట్రేషన్లు చేయాల్సి వస్తోంది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో గత ఏడాది కంటే 20 శాతం అదనపు ఆదాయం వచ్చినా అది పెద్ద విజయమేనని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# కేటీఆర్ ను కాదని....

హైదరాబాద్, జనవరి 3, తెలంగాణలో శీతాకాల అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యాయి.. తొలి రోజు సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు.. సంతకం పెట్టి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. శాసనసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా హరీష్ రావును నియమించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి కూడా డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా కేసీఆర్ అవకాశం కల్పించారు. శాసనమండలిలో భారత రాష్ట్ర సమితి తరఫున డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా ఎల్ రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని నియమించారు.. విప్ గా దేశపతి శ్రీనివాస్ ను నియమించారు. భారత రాష్ట్ర సమితి తరఫున ఫ్లోర్ లీడర్ గా మండలిలో సిరికొండ మధుసూదనాచారి కొనసాగుతారు.తాజా నియామకాలలో కెసిఆర్ తన కుమారుడు కేటీఆర్ ను ప్రస్తావించలేదు. పార్టీ వ్యవహారాలను కేటీఆర్ నిర్వహిస్తున్నప్పటికీ.. కెసిఆర్ ఆయన పనితీరు పట్ల అంత సుముఖంగా లేరని కొంతకాలంగా విమర్శలు వినిపిస్తున్నాయి. రాజకీయ విశ్లేషకులు కూడా ఇదే మాట అంటున్నారు. గులాబీ పార్టీ పెద్దతో సన్నిహితంగా ఉండే కొంతమంది వ్యక్తులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కేటీఆర్ కంటే కూడా పార్టీని హరీష్ రావు సమర్థవంతంగా నడిపించగలుగుతారని.. ఈ విషయం కెసిఆర్ కు గతంలో తెలుసని.. పుత్ర ప్రేమ వల్ల ఆయన కొంతకాలంగా పార్టీ పెత్తనం మొత్తం కేటీఆర్ కు అప్పగించారని.. అయితే తన అంచనాలకు మించిన స్థాయిలో కేటీఆర్ పనిచేయలేకపోతున్నారని.. అందువల్లే శాసనసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా హరీష్ రావుకు అవకాశం కల్పించారని ప్రచారం జరుగుతోంది.హరీష్ రావు ను డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా నియమించిన తర్వాత అసెంబ్లీలో పార్టీ వైఖరిని మరింత బలోపేతం చేస్తుందని గులాబీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. శాసనసభలో వ్యూహాలను అమలు చేయడంలో కేటీఆర్ కంటే కూడా హరీష్ రావు మెరుగ్గా పనిచేస్తారని ప్రచారం జరుగుతోంది. హరీష్ రావు కు బాధ్యతలు అప్పగించడం ద్వారా శాసనసభలో పార్టీ పనితీరు మెరుగుపడుతుందని.. బలమైన ప్రతిపక్షంగా భారత రాష్ట్ర సమితి తన పాత్రను పోషిస్తుందని.. గులాబీ పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు.. ఇటీవల కాలంలో కవిత కూడా పార్టీని హైజాక్ చేసే కుట్ర హరీష్ రావు అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఆమె ఆరోపణలకు తగ్గట్టుగానే కేసీఆర్ శాసనసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బాధ్యతను హరీష్ రావుకు అప్పగించారు. ఈ ప్రకారం కేటీఆర్ ను కెసిఆర్ పక్కన పెట్టినట్టేనా? త్వరలోనే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యత కూడా హరీష్ రావుకు అప్పగిస్తారా? అనే ప్రశ్నలను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. మరి దీనిపై గులాబీ నాయకులు ఇంతవరకు పెదవి విప్పలేదు.

# చెన్నమనేని రమేష్‌కు పెన్షన్ ఎలా ఇస్తారు

కరీంనగర్, జనవరి 3, బీఆర్ఎస్ నేత, వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ పౌరసత్వ వివాదం మరోమారు తెరపైకి వచ్చింది. భారత పౌరుడు కాదని హైకోర్టు తీర్పునిచ్చినప్పటికీ.. ఆయన మాజీ ఎమ్మెల్యే కోటాలో పెన్షన్ పొందడం వివాదాస్పదమైంది. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈ విషయంపై స్పందిస్తూ.. వెంటనే పెన్షన్ నిలిపివేయాలని గతంలో పొందిన ప్రయోజనాలను వెనక్కి తీసుకోవాలని అసెంబ్లీ సెక్రటరీని కోరారు.బీఆర్ఎస్ నేత చెన్నమనేని రమేష్ పౌరసత్వ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. ఆయన భారత పౌరుడు కాదని, ఎన్నికల్లో పోటీ చేసే సమయంలో జర్మనీ పౌరసత్వాన్ని దాచిపెట్టి మోసానికి పాల్పడ్డారని గతంలోనే హైకోర్టు తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. కోర్టు ఆయనకు రూ.30 లక్షల జరిమానా కూడా విధించింది. అయితే పౌరసత్వం లేదని తేలినప్పటికీ.. రమేష్ ఇప్పటికీ తెలంగాణ అసెంబ్లీ నుంచి నెలకు సుమారు రూ.60 వేలు మాజీ ఎమ్మెల్యే కోటాలో పెన్షన్‌ను పొందుతుండటం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది.

వేములవాడ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈ అంశంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చెన్నమనేని రమేష్‌కు పెన్షన్ చెల్లింపులను వెంటనే నిలిపివేయాలని ఆయన అసెంబ్లీ సెక్రటరీని కోరారు. ఒక విదేశీయుడికి భారత ప్రభుత్వ నిధుల నుంచి పెన్షన్ ప్రయోజనాలు ఎలా కల్పిస్తారని ఆయన ప్రశ్నించారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రమేష్ పొందిన జీతభత్యాలు, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలను కూడా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2024 డిసెంబర్‌లో హైకోర్టు ఇచ్చిన తీర్పును గుర్తు చేస్తూ.. వాస్తవాలను దాచిపెట్టి రమేష్ మోసానికి పాల్పడ్డారని శ్రీనివాస్ ఆరోపించారు.అసెంబ్లీ నిబంధనల ప్రకారం మాజీ ఎమ్మెల్యేలకు పెన్షన్, వైద్య ఖర్చులు వంటి సౌకర్యాలు ఉంటాయి. రమేష్ వేములవాడ నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైనందున.. 2023 డిసెంబర్ నుంచి ఆయనకు భారీగా పెన్షన్ అందుతోంది. దీనిపై ఆది శ్రీనివాస్ స్పందిస్తూ.. 'కోర్టు ఆదేశాల మేరకు ఆయన ఇప్పటికే రూ.30 లక్షల జరిమానా చెల్లించారు. అంటే ఆయన తప్పు చేశారని నిరూపితమైంది. అలాంటి వ్యక్తికి పెన్షన్ ఇవ్వడం ఏమాత్రం సమంజసం కాదు' అని వ్యాఖ్యానించారు. ఒకవేళ అసెంబ్లీ స్పీకర్ లేదా సెక్రటరీ దీనిపై తగిన చర్యలు తీసుకోకపోతే.. తాను మళ్లీ హైకోర్టును ఆశ్రయిస్తానని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.మరోవైపు.. ఈ వ్యవహారంపై న్యాయ నిపుణులు భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. రమేష్ భారత పౌరుడు కాదన్నది వాస్తవమని అయితే పెన్షన్ నిలిపివేత లేదా రికవరీపై నిర్ణయం తీసుకునే అధికారం కేవలం లెజిస్లేటివ్ సెక్రటరీకి ఉండదని మాజీ అడ్వొకేట్ జనరల్ కె. రామకృష్ణ రెడ్డి వెల్లడించారు. అసెంబ్లీ స్పీకర్ మాత్రమే దీనిపై తుది నిర్ణయం తీసుకోగలరని చెప్పారు. బాధితులు కోర్టు ద్వారా ఉత్తర్వులు పొందాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు. కోర్టు తీర్పులో జీతభత్యాల రికవరీ గురించి గానీ, పెన్షన్ గురించి గానీ ఎక్కడా ప్రస్తావించలేదని, అందుకే ఆయనకు పెన్షన్ పొందే హక్కు ఉందని రమేష్ వర్గీయులు వాదిస్తున్నారు. కాగా, ప్రభుత్వం, అసెంబ్లీ స్పీకర్ ఈ అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# మున్సిపల్స్ లో కాంగ్రెస్ పాచికలు

హైదరాబాద్, జనవరి 3, ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ దుమ్మురేపింది. కనివిని ఎరుగని స్థాయిలో స్థానాలను సంపాదించి సరికొత్త రికార్డు సృష్టించింది. వాస్తవానికి గులాబీ పార్టీ గట్టి పోటీ ఇస్తుంది అనుకున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో అలాంటి పరిస్థితి కనిపించలేదు. సొంత మీడియాలో డబ్బాలు కొట్టుకున్నప్పటికీ.. గులాబీ పార్టీ చెప్పుకునే స్థాయిలో మాత్రమే స్థానాలను సంపాదించుకుంది. పార్లమెంటు ఎన్నికల్లో 0 స్థానాలకు పరిమితమైన ఆ పార్టీ.. పంచాయతీ ఎన్నికల్లో కాస్త బెటర్ పెర్ఫార్మన్స్ కనపరిచింది.పంచాయతీ ఎన్నికల్లో సాధించిన ఉత్సాహం నేపథ్యంలో.. ఇప్పుడు ప్రభుత్వం పురపాలక ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో మొత్తం 117 మున్సిపాలిటీలు.. ఆరు కార్పొరేషన్లలో ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి ఐదున మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అన్ని పార్టీల నాయకులతో సమావేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. పదవ తేదీన వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రదర్శించనుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,996 వార్డుల ఓటర్ల జాబితా ఎన్నికల సంఘానికి చేరుకుంది. అంతేకాదు మంగళవారం మున్సిపాలిటీల వారిగా పోలీస్ స్టేషన్ల పేర్లను కూడా ప్రకటించింది. జనవరి 1న వార్డుల వారీగా ఓటర్ల జాబితాను ప్రకటించి.. ఆ తర్వాత అభ్యంతరాలు స్వీకరిస్తుంది.2019 మున్సిపల్ ఆక్ట్ ప్రకారం ఎన్నికల నిర్వహించబోతున్నారు. 2025 అక్టోబర్ 1 నాటికి అసెంబ్లీ నియోజకవర్గం వారిగా నమోదు చేసిన ఓటర్ల జాబితాను అనుసరించి.. పురపాలకాలు, నగర పాలకాలలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తున్నట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇక గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు.. ఇతర కార్పొరేషన్లు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమయ్యాయి. దీంతో ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక శాఖ పరిధిలో ఉన్న 124 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్లు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గానికి ఫిబ్రవరి వరకు గడువు ఉంది. ఖమ్మం, వరంగల్ నగర పాలకాలు, నకిరేకల్, జడ్చర్ల, అచ్చంపేట, సిద్దిపేట, కొత్తూరు వంటి మున్సిపాలిటీలకు ఫిబ్రవరి వరకు పాలకవర్గాలకు గడువు ఉంది.పంచాయతీ ఎన్నికల మాదిరిగానే మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా సత్తా చూపించాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. పంచాయతీ ఎన్నికల్లో సానుకూల ఫలితాలు వచ్చిన నేపథ్యంలో.. మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే స్థాయిలో ఫలితాలు వస్తాయని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది.

అందువల్లే ఆయా పురపాలకాల పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేసింది. కీలకమైన నాయకులను పార్టీలోకి చేర్చుకునే ప్రయత్నాలను మొదలుపెట్టింది. మరోవైపు గులాబీ పార్టీ కూడా గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తోంది.. ఇక పంచాయతీ ఎన్నికల్లో కమలం పార్టీ తన స్థాయికి తగ్గట్టుగా ఫలితాలు అందుకోలేకపోయినప్పటికీ.. పురపాలకాలలో సత్తా చూపించాలని భావిస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి సత్తా చూపించింది. అయితే ఈసారి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరింత విస్తరించిన నేపథ్యంలో. మెరుగైన ఫలితాలు సాధించాలని బిజెపి నాయకులు భావిస్తున్నారు.

# 60 మార్కులకే ఇంటర్ మ్యాథ్స్...

హైదరాబాద్, జనవరి 3, మన సమాజంలో చాలా మంది విద్యార్థులకు లెక్కల సబ్జెక్ట్ అంటేనే భయం. చదవకుండానే... అర్థం చేసుకోకుండానే ఫెయిల్ అవుతామని భయపడతారు. ప్రతి ఏటా పది, ఇంటర్ తరగతుల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్ అవుతోంది కూడా మ్యాథ్స్ సబ్జెక్ట్‌లోనే. మ్యాథ్స్ పరీక్ష అంటేనే మరీ ముఖ్యంగా ఇంటర్ విద్యార్థులు భయంతో వణికిపోతుంటారు. ఈ పరిస్థితిలో మార్పు తెచ్చేందుకు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం వచ్చే సంవత్సరం నుంచి ఇంటర్ విద్యార్థులకు కేవలం 60 మార్కులకే మ్యాథ్స్ పరీక్ష నిర్వహించబోతున్నారు. 2026-2027 విద్యా సంవత్సరం నుంచి ఇది అమలు కాబోతుంది.తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు... విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి, భారాన్ని తగ్గించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. మ్యాథమెటిక్స్ పరీక్షా సిలబస్, విధానంలోనూ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇప్పటి వరకు మ్యాథ్స్ పేపర్ అంటే 75 మార్కులకు రాత పరీక్ష ఉంది. వచ్చే ఏడాది నుంచి ఈ విధానం మారనుంది. మ్యాథ్స్ పరీక్ష కోసం... సీబీఎస్ఈ (అఆఇ) మాదిరి మన దగ్గర కూడా ఇంటర్నల్ మార్కుల విధానాన్ని తీసుకురావాలని బోర్డు నిర్ణయించింది.ప్రస్తుతం ఇంటర్‌లో మ్యాథ్స్?ఏ, మ్యాథ్స్?బీ రెండు పేపర్లకు చెరో 75 మార్కుల చొప్పున మొత్తం 150 మార్కులకు పరీక్ష నిర్వహిస్తున్నారు. అయితే వచ్చే విద్యా సంవత్సరం నుంచి మాత్రం తెలంగాణలో ఇంటర్ మ్యాథ్స్ పరీక్ష కేవలం 60 మార్కులకే జరగనుంది. ఇది కూడా థియరీ పార్ట్. మిగిలిన 15 మార్కులను 'ఇంటర్నల్స్'కు కేటాయించనున్నారు. విద్యార్థి సామర్థ్యం, ప్రాజెక్టులు, అటెండెన్స్ వంటి అంశాల ఆధారంగా ఇంటర్నల్స్‌లో ఈ 15 మార్కులు వేస్తారు.దీంతో విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి కొంత తగ్గే అవకాశం ఉంది. ఇప్పటివరకూ ఎంపీసీ , ఎంఈసీ విద్యార్థులకు మ్యాథ్స్ పేపర్ ఒకేలా ఉంది. రెండు పేపర్లకు వచ్చే 150 మార్కులను శాతంగా తీసుకొని వంద మార్కులకు కుదించారు. ఇకపై ఈ విధానానికి చెక్ పడనున్నది. ఎంఈసీ విద్యార్థులకు మ్యాథ్స్ పేపర్‌ను వంద మార్కులకు నిర్వహించనున్నారు. ఎంపీసీ, ఎంఈసీ విద్యార్థులకు వేర్వేరుగా ప్రశ్నపత్రాలు రూపొందించనున్నారు.అలానే ఇంటర్ పరీక్షల విధానంతో పాటు సిలబస్‌లో కూడా భారీ మార్పులు చేయబోతున్నారు. ప్రస్తుతం ఎక్కువ మంది విద్యార్థులు... మ్యాథ్స్ బీలోనే ఫెయిల్ అవుతున్నారు. దీన్ని గమనించిన ఇంటర్ బోర్డు... మ్యాథ్స్ బీ పాఠ్య పుస్తకంలోని కొన్ని కఠినమైన చాప్టర్లను మ్యాథ్స్ ఏలోకి మార్చాలని డిసైడ్ అయింది. ఈ మార్పులన్నీ వచ్చే విద్యా సంవత్సరం (2026?27) నుంచే పక్కాగా అమలు కానున్నాయి.

# పత్తి రైతులకు షాక్

అదిలాబాద్, జనవరి 3, తెలంగాణలో పత్తి సాగుకు పురిటిగడ్డగా పేరొందిన ఆదిలాబాద్ జిల్లాలో పత్తి రైతులు ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో మునిగిపోయారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తాజాగా పత్తి కొనుగోలు ధరలను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం అన్నదాతల పాలిట పిడుగులా మారింది. నాణ్యత సాకుతో ఇప్పటికే ఇబ్బందులు పెడుతున్న అధికారులు.. ఇప్పుడు క్వింటాల్ పత్తి ధరపై ఏకంగా యాభై రూపాయలు కోత విధించారు. దీంతో కొత్త ధర 8 వేల 50 రూపాయలుగా నిర్ణయించారు.సిసిఐ అధికారులు ఈ ధర తగ్గింపుకు విచిత్రమైన కారణాలను చూపుతున్నారు. పత్తిలో ఉండే పింజా పొడవు తక్కువగా ఉందని.. అందుకే నాణ్యత లేని పత్తిగా పరిగణించి ధర తగ్గించామని చెబుతున్నారు. ఈ కొత్త ధరలు అమలులోకి రానున్నాయి. అయితే.. పంట సాగు సమయంలో వాతావరణ మార్పులు, అకాల వర్షాల వల్ల పింజా పొడవులో స్వల్ప మార్పులు రావడం సహజమని.. దీనిని సాకుగా చూపి ధర తగ్గించడం అన్యాయమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కేవలం ధర తగ్గింపు మాత్రమే కాకుండా.. కొనుగోలు పరిమితుల్లో కూడా సిసిఐ భారీగా కోత విధించింది. గత ఏడాది ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తిని సేకరించిన సిసిఐ.. ఈసారి ఆ పరిమితిని కేవలం 7 క్వింటాళ్లకు కుదించింది. అంటే ఎకరాకు 5 క్వింటాళ్ల దిగుబడిని రైతులు బహిరంగ మార్కెట్లో దళారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పత్తిలో తేమ 8 నుండి 12 శాతం మించకూడదనే నిబంధన రైతులను వేధిస్తోంది. చలికాలం ప్రభావంతో తేమ సహజంగానే ఎక్కువగా ఉంటుందని.. ఈ నిబంధన వల్ల పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు.ప్రభుత్వం పారదర్శకత కోసం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ గ్రామీణ ప్రాంత రైతులకు శాపంగా మారింది. స్లాట్ బుకింగ్, రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయడంతో స్మార్ట్ ఫోన్లు లేని నిరక్షరాస్య రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నమోదు ప్రక్రియ తెలియక.. సర్వర్ సమస్యల వల్ల స్లాట్లు దొరక్క రైతులు తమ పంటను మార్కెట్లకు తీసుకురాలేకపోతున్నారు.ఒక ఎకరం పత్తి సాగు చేయడానికి విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చు కలిపి దాదాపు 30 వేల నుండి 40 వేల రూపాయల వరకు పెట్టుబడి అవుతోంది. కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుమతులపై సుంకాలను సడలించడంతో అంతర్జాతీయ మార్కెట్లో ధరలు తగ్గి, దాని ప్రభావం స్థానిక రైతులపై పడింది. అటు బహిరంగ మార్కెట్లో ధర లేక, ఇటు సిసిఐ నిబంధనల వల్ల గిట్టుబాటు ధర దక్కక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకుని పాత కొనుగోలు పరిమితిని పునరుద్ధరించాలని.. ధర తగ్గింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రైతు సంఘాలు ఐక్యంగా డిమాండ్ చేస్తున్నాయి.

## మళ్లీ మొదటికొచ్చిన హైదరాబాద్ మెట్రో రైల్ టేకోవర్

హైదరాబాద్ రేవంత్ రెడ్డి ప్రభుత్వపు అలసత్వం అధికారుల నిర్లక్ష్యం ఎంత దారుణంగా ఉన్నాయో చెప్పేందుకు ఇదొక తాజా ఉదాహరణ. హైదరాబాద్ మెట్రో రైల్‌ను ఎల్ అండ్ టీ నుండి రూ 15,000 కోట్లకు కొనుగోలు చేస్తామని ఆర్భాటంగా ప్రకటించి నాలుగు నెలలు గడచినా, ఈ వ్యవహారం ఒక అడుగు ముందుకు, రెండు అడుగులు వెనక్కు అన్నచందంగా తయారైంది.తాజాగా ఈ టేకోవర్‌ను దగ్గరుండి జరపడానికి టెండర్ వేసి మరీ ఎంపిక చేసిన ట్రాన్సాక్షన్ అడ్వైజర్ ఐడీబీఐ క్యాపిటల్, సంస్థకు మెట్రో రైల్, లేదా మామూలు రైల్వే టెక్నాలజీని సాంకేతికంగా మదింపు చేసే అనుభవం కానీ సామర్థ్యం కానీ లేవని తెలిసింది. దీంతో తలపట్టుకున్న అధికారులు ఈ అంశాల్లో పూర్వ అనుభవం ఉన్న మరొక కన్సల్టెంట్ కోసం వెతుకులాట మొదలుపెట్టారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు నెలల్లో ఎల్‌డటీ టేకోవర్ చేస్తాం అని నాలుగు నెలల క్రితం బీరాలు పలికినా, నిజానికి ఇప్పుడు కొత్త ట్రాన్సాక్షన్ అడ్వైజర్‌ను ఎన్నిక చేసే ప్రక్రియనే మరో ఆరునెలలు పట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.ఎల్ డ టీ సంస్థ ఎన్నో ఒప్పందాలు కుదుర్చుకుందని, అవన్నీ సరిగ్గా అధ్యయనం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేస్తే, ఆ తరువాత లీగల్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని మెట్రో ఉన్నతాధికారులు చెబుతున్నారు. మెట్రోను టెకోవర్ చేయడానికి రూ 15,000 కోట్ల డబ్బు కావాలని. అసలే ఆర్థిక పరిస్థితి సరిగ్గాలేని ఈ సమయంలో అంత డబ్బును సమకూర్చుకోవడం కూడా కష్టమేనని ఆర్థికశాఖ అధికారులు అంటున్నారు.ఎల్ డ టీ సంస్థకు లీజుకు ఇచ్చిన 200 ఎకరాల భూమి, షాపింగ్ మాల్స్ అన్నీ తెగనమ్మి మెట్రో రైల్‌ను కొందాం అనే ప్లాన్‌లో రేవంత్ ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. రెండేళ్లుగా రేవంత్ ప్రభుత్వ నిష్క్రియాపరత్వంతో నూతన మెట్రో రైల్ నిర్మాణ ప్రణాళికలు అన్నీ ఆగిపోవడంతో నగర ప్రజలు ట్రాఫిక్ జాంలతో నరకం చవి చూస్తున్నారు.

# సావిత్రి బాయి జీవితం ఆదర్శప్రాయం

## జాగృతి అధ్యక్షురాలు కవిత



సూర్యాపేటసావిత్రి బాయి పూలే తన 17 ఏళ్ల వయసులోనే బాలికల కోసం ప్రత్యేకంగా పాఠశాల ఏర్పాటు చేశారు. తన భర్త జ్యోతిరావ్ పూలే సహకారంతో ఆమె చదువుకోవటమే కాకుండా బాలికల చదువు కోసం పోరాటం చేశారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొనియాడారు. సూర్యాపేట జిల్లాలో జాగృతి జనంబాట కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తూ వీడియో సందేశం రిలీజ్ చేసారు.

కవిత మాట్లాడుతూ ఎన్నో అవమానాలు ఎదురైన అకుంఠిత దీక్షతో ముందుకు వెళ్లారు. ఇవ్వాళ దేశంలో కోట్లాది మంది ఆడబిడ్డలు చదువుకుంటున్నారంటే ఆమె పోరాట, త్యాగ ఫలమే. సాయిత్రి భాయ్ పూలే జయంతి సందర్భంగా దేశంలో ఆడబిడ్డల అక్షరాస్యత తక్కువ ఉన్నచోట మనం ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది. జనం బాటలో భాగంగా గద్వాల్, నాగర్ కర్నూల్ లో ఆడబిడ్డల అక్షరాస్యత చాలా తక్కువ ఉన్నట్లు గుర్తించాం. ఆ ప్రాంతంలో మహిళల అక్షరాస్యత పెంచేందుకు సంకల్పం తీసుకుంటున్నానని అన్నారు..

# జర్నలిస్టుల సంక్షేమానికి ముందడుగు

**ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ అభివృద్ధికి నిధుల కేటాయింపు**

**సీతక్క చిత్ర పటానికి పాలాభిషేకం**




ములుగు ప్రజల సంక్షేమం, అభివృద్ధి పథకాల అమలులో ముందుండే తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అభిమానులు, జర్నలిస్టులు సీతక్క చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం రూ. 35 లక్షల నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతగా శనివారం ఏటూరునాగారం మండలకేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణం వద్ద పాలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు. జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రెస్ క్లబ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సీతక్క గారు తీసుకున్న నిర్ణయం అభినందనీయమని పలువురు కొనియాడారు ప్రెస్ క్లబ్ ద్వారా జర్నలిస్టులకు మెరుగైన వసతులు, వృత్తి పరమైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ సభ్యులు, స్థానిక నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో సమస్యల పరిష్కారం

**– అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు లు కొలిపాక సాగర్, ఆకుల సతీష్**



పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ గుమస్తా సంఘం నూతన కార్యవర్గాన్ని మార్కెట్ యార్డు ఆవరణలో జరిగిన ప్రత్యేక సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స భ్యులందరి ఏకాభిప్రాయం మేరకు కొత్త కార్యవర్గాన్ని ప్రకటించుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మాజీ ఏఎంసీ చైర్మన్ జడల సురేందర్, గంట శ్రీనివాస్, కాసనగొట్టు రత్నాకర్, అధ్యక్షులుగా కొలిపాక సాగర్, ఉపాధ్యక్షులు గా నర్ల గోపాల్ యాదవ్, నలువాల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల సతీష్, కోశాధికారిగా రేచవేణి ఓదెలు తో పాటు, కార్యవర్గ సభ్యులుగా మొహమ్మద్ అలీ, రావుల గోపీ, పెరుక రాజేందర్, జక్కుల రాజేశం, తౌట తిరుపతి, గణబోయిన మల్లి కార్జున్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ గుమస్తా సంఘం లక్ష్యాలు, భవిష్యత్తు కార్యాచరణ వివరించారు. గుమస్తాలందరి సమస్యల పరిష్కారం కోసం, అలాగే సంఘం అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం సమిష్టిగా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. గుమస్తాల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తామ ని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు గుమస్తా సంఘ సభ్యులు, నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. కొత్త నాయకులకు పూలమాలలు వేసి,శాలువాలతో సత్కరించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన నాయకత్వం ఆధ్వర్యంలో గుమస్తా సంఘం మరింత బలోపేతం అవుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆర్యవైశ్యులకు కూటమి నేతలనుంచి బెదిరింపులు

## చంద్రబాబుకి ఆర్యవైశ్యులు అంటే చులకన

విజయవాడ రాష్ట్రంలో ఆర్యవైశ్యులపై జరుగుతున్న వరుస దాడులపై మాజీమంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు స్పందించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఆర్యవైశ్యులపై దాడులు మితిమీరిపోతున్నాయి. రాష్ట్రంలో ఆర్యవైశ్యులు వ్యాపారం చేయనీయకుండా కూటమి నేతలు అడ్డుపడుతున్నారు. మొన్న పొదిలిలో అమానుషంగా అవినాష్, అయన తండ్రిని కొట్టడం, నేడు దర్శిలో గంగ దేవరపల్లిలో ఒక డిపో నిర్వహిస్తున్న సత్యనారాయణ పై వేధింపులు, దశాబ్దాల కాలంగా నిర్వహిస్తున్న రేషన్ డీలర్ సత్యనారాయణ పై వేధింపులు సరైనవి కావని అన్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక సత్యనారాయణ రేషన్ డీలర్ షిప్ వదులుకోవాలని కూటమి నేతలు బెదిరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆర్యవైశ్యులు బతకాలంటే భయమేస్తుంది. రేషన్ డీలర్ షిప్ ని వదులుకోకపోతే కిడ్నాప్ చేస్తామని బెదిరింపులు చేసారు. బెదిరింపులకు తాళలేక దేవస్థానంలో రేషన్ డీలర్ సత్యనారాయణ తలదాచుకున్నాడు. దర్శి పోలీసులు కూటమినేతలకు సపోర్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు.

రాష్ట్రంలో రోజుకు ఒకచోట ఆర్యవైశ్యులపై దాడి జరుగుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్యవైశ్యులకు రక్షణ లేదు. కూటమి ప్రభుత్వంలో పని చేస్తున్న ఆర్యవైశ్య మంత్రి ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారు. ఎందుకని ప్రశ్నించడం లేదు. పొదిలి లో ఆర్యవైశ్యులపై దాడి చేసిన ఎస్ఐపై ఎందుకు సస్పెండ్ వైటు వేయలేదు. చంద్రబాబుకి ఆర్యవైశ్యులు అంటే చులకన. కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిచి ఆర్యవైశ్యులపై దాడులను ఆపాలి అని డిమాండ్ చేస్తున్నా. ఓ పక్క తెలుగుదేశం నేతలతో ఆర్యవైశ్యులపై దాడులు మరో ప్రక్క అధికారులు పోలీసులతో వేధింపులు ఎదురవుతున్నాయి. ఈ దాడులపై రాష్ట్రవ్యాప్త ఆర్యవైశ్య సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్యవైశ్యులపై దాడులు కనక నిలుపుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఆర్యవైశ్యులమంతా కలిసి తిరుగుబాటు చేస్తామని అన్నారు.

# గోవిందరాజస్వామి ఆలయ ఘటన దారుణం

## భూమన

తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి ఆలయ ఘటన దారుణాతి దారుణమని టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వంలో టీటీడీ ప్రతిష్ట పూర్తిగా మంటగలిసిందని ఆరోపించారు. ఓ తాగుబోతు రాజగోపురంపైకి ఎక్కి.. మందు కావాలని డిమాండ్ చేయడం చూస్తుంటే భద్రత ఏ స్థాయిలో ఉందో తెలుస్తుందన్నారు. తిరుమల కొండపై మద్యం, మాంసం ఎక్కడ చూసినా దొరుకుతోందని మండిపడ్డారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు దర్శనాల చిట్టా బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

# రామగుండంలో మొదలైన కార్పొరేషన్ ఎన్నికల సందడి.

**60, డివిజలతో పెరిగిన ఆశావాహులు.**

**అనుకున్నది ఒక్కటి! అయినది ఒక్కటి!**

**అధికార పార్టీ టికెట్ నాకేనంటూ ప్రచారం. కాంగ్రెస్ నాయకులు మొదలైన గుబులు.**



గోదావరిఖని : తెలంగాణ ప్రభుత్వం కార్పొరేషన్ ఎలక్షన్లు ఫిబ్రవరిలో జరుపుతామని తెలపడంతో రామగుండం కార్పొరేషన్ లో మొదలైన రాజకీయ సందడి పోటీ చేయదలుచుకున్న ఆశావాహులు రామగుండం డివిజన్లో ఇప్పటినుండే స్థానిక వార్డు ప్రజలను, కుల సంఘాలను, పెద్దమనుషులను, యువకులను కలుసుకుంటూ ఇప్పటి నుండే చర్చలు జరుపుతున్నారు. రిజర్వేషన్ అనుకూలిస్తే. రామగుండం కార్పొరేషన్ రిజర్వేషన్ అనుకూలిస్తే ఏ డివిజన్ నుండి పోటీ చేయాలంటూ ఇప్పటి నుండే లెక్కలు వేస్తున్నారు . అంతేకాకుండా అభ్యర్థుల గెలుపు సులభతరం అయ్యే డివిజన్ పోటీ చేయాలని, డివిజన్లో రిజర్వేషన్, జనరల్, బీసీ, ఎస్సీ, అవుతుందని అభ్యర్థులంతా ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

డివిజన్లో పురుషుల, మహిళ అవుతుందా! ఆశావాహులు లెక్కలు వేస్తున్నారు. ఒకవేళ రిజర్వేషన్ అనుకూలించకపోతే ,ఏ డివిజన్ నుండి పోటీ చేయాలా! లేదా ఉన్న డివిజన్లో పోటీ చేయాలా అంటూ లెక్క వేయడమే కాకుండా ఆశావాహుల కుల బలం ఎంత ఉంది. తమ స్నేహితులు ఎంతమంది ఉన్నారు. ఇప్పటి నుండే లెక్కలో మునిగారు. డివిజన్లో రిజర్వేషన్ అనుకూలించకపోతే తమ తల్లి, లేదా భార్య బరిలో ఉంటుందని జోరుగా ప్రచారం చేస్తున్నారు. 60 డివిజలతో పెరిగిన ఆశావాహులు. రామగుండం కార్పోరేషన్ 60 డివిజన్ గా ఏర్పడడంతో పెరిగిన ఆశావాహులు ప్రతి డివిజన్ కు ఓటర్లు కనిష్టంగా 2300 నుండి 3000 మూడు వేల వరకు ఉండొచ్చని అంచనాలతో అభ్యర్థులు లెక్కలు వేసుకుంటున్నారు. ఈ డివిజన్ పెరగడంతో కొందరి అభ్యర్థులకు గెలుపు సులభం కావడం, కొంతమంది అభ్యర్థులకు గెలుపు కష్టంగా మారిందని అంటున్నారు. రామగుండం కార్పొరేషన్ 60 డివిజన్లు ఏర్పడడంతో

అనుకున్నది ఒక్కటి అయినది ఒక్కటి అన్నట్లు ఉందని అభ్యర్థులు వాపోతున్నారు. తమ బంధువులు, స్నేహితులు, మరియొక డివిజన్లో కలిశారంటూ కొందరు అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా రామగుండం కార్పొరేషన్ ఎలక్షన్లో ఈసారి రసవత్తరంగా ఉంటుందని స్థానికులు అనుకుంటున్నారు. కాంగ్రెస్ నాయకుల్లో మొదలైన గుబులు. రామగుండం కార్పొరేషన్ ఎలక్షన్లు సమీపించడంతో రామగుండం కాంగ్రెస్ నాయకుల్లో గుబులు మొదలైంది. రామగుండం కాంగ్రెస్ నాయకులు చాలా కాలం నుండి పార్టీని పట్టుకున్న వారికి టికెట్ ఇస్తారా! లేదా! ఈ మధ్యకాలంలో వివిధ పార్టీలను వీడి పార్టీలో చేరిన వారికి టికెట్ లభిస్తుందా! అని కొందరు కాంగ్రెస్ నాయకుల కు గుబులు మొదలైంది. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని అధికారం లేనప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారికి మాత్రమే టిక్కెట్ ఇవ్వాలంటూ పార్టీని వీడి మధ్యలో వచ్చిన పార్టీ టికెట్ ఇవ్వడం సమంజసం కాదని కాంగ్రెస్ నాయకులు చర్చించుకుంటున్నారు . ఏదేమైనా చాలాకాలంగా కాంగ్రెస్ పార్టీని పట్టుకొని ఉన్నవారికి కార్పొరేషన్ ఎలక్షన్ లో అధికార పార్టీ టికెట్ ఇవ్వడం న్యాయమని స్థానికులు అనుకుంటున్నారు. అధికారి పార్టీ టికెట్ నాకే!. రాబోయే రామగుండం కార్పొరేషన్ ఎలక్షన్లలో అధికార పార్టీకి చెందిన టికెట్ నాకేనంటూ నన్నే గెలిపించాలంటూ ఇప్పటి నుండే డివిజన్లో ఓటర్లను కలుసుకుంటూ వారికి నచారణ అదే చెబుతున్నారు. డివిజన్లో చాలామందికి చాలా కాలం నుండి ఆపద సమయంలో ఆదుకున్నాను అంటూ అంతేకాకుండా అధికార పార్టీ టికెట్ నాకే సొంతం అంటూ ఓటర్లకు చుట్టూ తిరుగుతూ వారిని మచ్చిక చేసుకుంటున్నారు. డివిజన్లో మొదలైన మద్యం, విందులు, హామీలు. రామగుండం కార్పొరేషన్ ఎన్నికలలో గెలవడానికి ఆశావాహులు డివిజన్లోని ఓటర్లకు ఇప్పటి నుండే హామీలతోపాటు వారికి పార్టీలు ఇవ్వడమే కాకుండా డివిజన్ యువకులకు, కుల పెద్దలకు, డివిజన్ పెద్దమనుషులకు విందులు,హామీలు, ముడుపులు కూడా అందుతున్నాయని స్థానిక డివిజన్లో ఓటర్లు అనుకుంటున్నారు. రాబోయే రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో డివిజన్ ఓటర్లు తమ డివిజన్ ను అభివృద్ధిపరిచే వారిని, విద్యావంతులను, సామాజిక సేవ చేసే వారిని గెలిపించుకోవాలని అనుకుంటున్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు**



పెద్దపల్లి మహాత్మాగాంధి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకే ప్రధాని నరేంద్ర మోడీ గాంధీ పేరును తొలగించి కొత్త చట్టాన్ని తీసుక వచ్చిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. పాత పథకాన్ని యధావిధిగా కొనసాగించేందుకు బీజేపీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు కృషి చేయాలని, కులం, మతం, ప్రాంతీయ తత్వం పాల పొంగులాంటివని, వాటితో ఎప్పటికి అధికారంలోకి రాలేరని, ప్రజల బాగు కోసం పని చేయాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఎంజీఎస్ఆర్డీఎస్ పథకానికి సవరణ చేసి కొత్తగా తీసుక వచ్చిన వీబీ–జీ రామ్ పథకం జరిగిన చర్చ సం దర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తుంగలో తొక్కి కొత్త పథకాన్ని తీసుక వచ్చిందని, ఆరు మాసాల్లో దీనిని అమలు చేయాలనే దర్మార్గమైన ఆలోచన చేసిందన్నారు. 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్రం భరించే విధంగా చట్టం చేశారని, తద్వారా తెలంగాణ రాష్ట్రంపై 1800 కోట్ల రూపాయల భారం పడనున్నదని అన్నారు. 2005 లో ఆనాటి యూపీఏ ప్రభుత్వం సోనియాగాంధీ ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుక వచ్చిందన్నారు. 2009లో ఈ పథకానికి మహాత్మాగాంధి పేరు పెట్టారని అన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూలీల వలసలు ఆగాయన్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని వ్యవసాయ కూలీల, ఇతర కూలీలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరిందన్నారు. ఈ పథకం పేదలకు వరమన్నారు. భార్య భర్తలిద్దరికి ఒకే జాబ్ కార్డుపై ఒకే చోట పని దొరుక తున్నద న్నారు. అలాంటి పథకాన్ని పూర్తిగా ఎత్తి వేసే కుట్రలో భాగంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతున్న దన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుక వచ్చిన మహాత్మాగాంధీ పేరును తీసేయాలనే ఆలోచన చేయడనీ దుర్మార్గ చర్యని దీనిని అసెంబ్లీ సాక్షిగా ఖండిస్తున్నానని అన్నారు. గ డిచిన 12 ఏళ్ల మోడీ పాలనలో ఒక్క కొత్త సంక్షేమ పథకాన్ని తీసుక వచ్చిన పాపాన లేదని, ఉన్న పథకాల ను తుంగలో తొక్కుతు న్నారని ఆరోపించా రు. సర్జికల్ స్ట్రయిక్, రామ్ మందిర్ పేరిట రెండుసార్లు అధికారంలోకి వచ్చారని, ఆ విధంగా ఎప్పటి కీ అధికారంలోకి రాలేరని అన్నారు. కులం, మతం, ప్రాంతీయ తత్వం పాల పొంగు లాంటివని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి చర్చించాల్సిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు బీజేపీకి భయపడి పారిపోయా రని విమర్శించారు. ఆ పథకం గురించి తాము మాట్లాడితే, ఏ ప్రమాదం ఉంటుందోనని బయటకు వెళ్లారని ఏద్దేవా చేశారు. అబద్ధాలతో బతికే బీఆర్ఎస్ నాయకులకు అధికారంపై ఉన్న ధ్యాస ప్రజలపై లేదని విమర్శించారు. కొత్త చట్టాన్ని రద్దు చేసి ఎంజీఎన్ఆర్జీఎస్ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని ఎమ్మెల్యే విజయరమణారావు డిమాండ్ చేశారు. ఈ విషయమై బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రధానిపై ఒత్తిడి తీసుకురావాలని సూచించా రు.

# రైతన్నల గౌరవార్థం పాస్ పుస్తకాలపై రాజముద్ర.

## రుద్ర వరంఎమ్మెల్యే భూమా అఖిలమ్మ ఆదేశాల మేరకు పుస్తకాలు పంపిణీ

## :- టిడిపి జిల్లా సహాయ కార్యదర్శి ముల్లా రజాక్.

రుద్రవరం (చిలకలూరు) :- రైతన్నల గౌరవార్థం భూ యాజమాన్య హక్కు పత్రాలపై రాజముద్ర లిఖించినట్లు నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ సహాయ కార్యదర్శి ముల్లా రజాక్ పేర్కొన్నారు. రుద్రవరం మండల పరిధిలోని చిలకలూరు గ్రామంలో ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలను రెవెన్యూ అధికారుల సమక్షంలో శనివారం పంపిణీ చేసినట్లు రజాక్ తెలిపారు.ఆరుగాలం కష్టపడి ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసే అన్నదాతకు రాజముద్రకు స్వతంత్ర భారతావని నుండి ప్రభుత్వ రాజ ముద్రతో భూ హక్కు యాజమాన్యం పత్రాలు ఉండడం గమనార్హం అని సూచించారు. భూమి ఎవరిదో వారి ఫోటోలు మాత్రమే పట్టాదార్ పాస్ పుస్తకాలలో ఉండాలన్న సదుద్దేశంతో తెలుగుదేశం పార్టీ నూతన పాస్ పుస్తకాలను మంజూరు చేసినట్లు తెలిపారు. యాజమాన్య హక్కులు కల్పించి రైతన్నలకు సముచిత స్థానం కల్పించడమే ఆంధ్రప్రదేశ్ లో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు మరియు ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిల ప్రియా గారి లక్ష్యమని ముళ్ల రజాక్ స్పష్టం చేశారు. వన్ బి, అడంగల్ ఒంటి రెవెన్యూ రికార్డులు కావలసిన రైతన్నలు మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పొందవచ్చని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ముళ్ల రజాక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖర్ వీఆర్వో హుస్సేన్ టిడిపి యువ నేతలు ఈ రాముడు, ఉపాది హామీపథకం సి గోపాల్, ముల్లా అన్వర్, ముల్లా వన్నూరు సాహెబ్ శిరివెళ్ల హుస్సేన్ భాష, నరసింహ గౌడ్, ఇతర నాయకులు కార్యకర్తలు ప్రముఖులు అధికారులు పాల్గొన్నారు.

# మేయర్ కు కమిషనర్ శుభాకాంక్షలు







హైదరాబాద్ 03, జనవరి 2026:జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గారికి కమిషనర్ ఆర్ వి కర్ణన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లోమేయర్ ను శనివారంమర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికల విభాగం అదనపు కమిషనర్, ఎల్ బి నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, పలువురు డిప్యూటీ కమిషనర్ లు మేయర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# నాకు పునర్జన్మనిచ్చింది కొండగట్టు అంజన్న

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



జగిత్యాల ఏపీ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామిని శనివారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు రూ. 35.19 కోట్ల తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో భక్తుల వసతి కోసం 96గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి పవన్ కల్యాణ్ భూమి పూజ చేశారు. పవన్ కల్యాణ్ తోపాటు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, తెలంగాణ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ. కొండగట్టు అంజన్న అంటే నాకు సెంటిమెంట్. అంజన్న ఆశీస్సులతోనే ప్రమాదం నుంచి బయటపడ్డ కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కొండగట్టు అభివృద్ధికి నా వంతు సాయం చేస్తానని పవన్ అన్నారు. గతంలో దర్శనానికి వచ్చిన ప్పుడు దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యులు, తెలంగాణ నాయకులు అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది. అంజన్న ఆశీస్సులతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పవన్ అన్నారు. గిరి ప్రదక్షిణ అంశాన్ని నా దృష్టికి తెచ్చారు. కొండగట్టు గిరి ప్రదక్షిణకు సహాయం చేస్తామని పవన్ కళ్యాణ్ చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పవన్ కల్యాణ్ కృతజ&ఞతలు తెలిపారు. రేవంత్ రెడ్డి పూర్తిగా సహకరిస్తున్నారని, ఆంజన్న ఆశీస్సులు ఆయనకు ఉండాలని పవన్ పేర్కొన్నారు.

# ఆటో డ్రైవర్ల అక్రమ అరెస్టులను ఖండించిన కేటీఆర్

హైదరాబాద్ జనవరి 3 రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్ల అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఈ అంశాన్ని అసెంబ్లీ దృష్టికి తీసుకువస్తామని, అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన ఆటో డ్రైవర్ల జేఏసీ నేతలను, వేలాది మంది ఆటో డ్రైవర్లను అక్రమంగా అరెస్టు చేయడంపై మండిపడ్డారు.నిన్నటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లను, ఆటో యూనియన్ల నేతలను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. వేలాది మంది ఆటో డ్రైవర్లను రాష్ట్రవ్యాప్తంగా అనేక పోలీస్ స్టేషన్లలో అదుపులోకి తీసుకొని బంధించి ఉంచడం దుర్మార్గమైన చర్యగా విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ వైఖరిని ప్రశ్నిస్తే, నిర్బంధాలు, అరెస్టులతో గొంతు నొక్కుతున్నదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేసిన ఆటో యూనియన్ల నేతలను, ఆటో అన్నలను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీల అమలుపై స్పష్టమైన ప్రకటనను, ఆటో అన్నలు కోరినట్లుగానే ఈరోజే అసెంబ్లీలో ప్రభుత్వం చేయాలని కేటీఆర్ కోరారు. ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు కొనసాగకుండా ఉండాలంటే, వారికి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు.

# పారిశుద్ధంపై మరింత ఫోకస్ పెంచాలి-

# పారిశుద్ధంపై ప్రజలను చైతన్యం చేయాలి.

## పరిశుభ్రనగరంగా గ్రేటర్ హైదరాబాద్ ను తీర్చిదిద్దాలి

## వెబ్ ఎక్స్ దృశ్య మాధ్యమ సమీక్షలో జోనల్, డిప్యూటీ కమిషనర్లకు కమిషనర్ ఆదేశం


## డ్రైవ్ లో భాగంగా ఇప్పటి వరకూ అదనంగా 1458 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు, 547 నిర్మాణ వ్యర్థాల తరలింపు

హైదరాబాద్, 03 జనవరి 2026:గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పారిశుద్ధం మరింతగా మెరుగుపరచడానికి జోనల్, డిప్యూటీ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఆదేశించారు.శనివారం గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా జీహెచ్ఎంసీ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం, ఇతర అభివృద్ధి కార్యక్రమాల పై అదనపు కమిషనర్ లు, జోనల్ కమిషనర్ లు, ఇంజనీరింగ్, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కమిషనర్వెబ్ ఎక్స్ దృశ్య మాధ్యమ సమీక్ష నిర్వహించారు.జీహెచ్ఎంసీ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా చేపట్టాలన్నారు.పారిశుధ్య కార్యక్రమాలతో పాటు పరిశుభ్రత ప్రాధాన్యతను ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ప్రజా భాగస్వామ్యంతో పరిశుభ్రనగరంగా గ్రేటర్ హైదరాబాద్ ను తీర్చిదిద్దాలన్నారు.ఇప్పటి వరకూ 1458 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు, 547 నిర్మాణ వ్యర్థాల తరలింపుతొలిరోజు ఫుట్ ఓవర్ బ్రిడ్జి క్లీనింగ్ తో ప్రారంభమైన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం గడిచిన ఆరు రోజుల్లో ఫ్లై ఓవర్లు ,రోడ్డు పక్కలు, డివైడర్లు, సెంట్రల్ మీడియన్లు, కర్బ్ స్టోన్లు,చెరువులు, నాలాలు,ఫుట్‌పాత్‌లు, పార్కులు , నిర్మాణ-కూల్చివేత (జ ఐ) వ్యర్థాల తొలగింపు ప్రక్రియను చేపట్టారు.జీహెచ్ఎంసీ పరిధి 300 వార్డులలోనీ మొత్తం 1204 ఏరియాలు,పాయింట్ లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్ లు, గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ లు, పార్క్ లలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టగా, ఇప్పటి వరకు అదనంగా1458 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు, 547 నిర్మాణ వ్యర్థాల తరలింపు చేపట్టారు. డ్రైవ్ లో భాగంగారోడ్డు ప్రక్కన సుదీర్ఘకాలంగా నుంచి ఉంచుతున్న పాడైపోయిన కార్లను తొలగించి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు.ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం అమలును కమిషనర్ ఆర్ వి కర్ణన్ , జోనల్ కమిషనర్ లు , డిప్యూటీ కమిషనర్ లు ఆకస్మికంగా తనిఖీ చేస్తూ క్షేత్ర స్థాయిలో ప్రభావంతంగా అమలయ్యేలా చూస్తున్నారు.

# 50 మంది ఎమ్మెల్యేలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్...

## ఏపీ లో నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి కదలిక వచ్చింది...

2026 నాటికి నియోజకవర్గాల పునర్విభజన ఖాయమని తేలింది...వాస్తవానికి 2014 రాష్ట్ర విభజన తోనే నియోజకవర్గాల పునర్విభజన జరగాలి. ఇప్పుడు ఉన్న సంఖ్య పెరగాలి. కానీ అలా జరగలేదు. దానికి రకరకాల కారణాలు ఉన్నాయి...ముఖ్యంగా జన గణనతో పాటు మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం తరువాతనే పునర్విభజన అని సంకేతాలు వచ్చాయి...అయితే జన గణనతో పాటు మహిళా బిల్లు ఆమోదం పొందనుండడంతో 2026 లో నియోజకవర్గాల పునర్విభజన అని స్పష్టమౌతోంది...అదే జరిగితే ఏపీలో అదనంగా మరో 50 నియోజకవర్గాలు ఏర్పాటు కానున్నాయి...దీంతో అసెంబ్లీ స్థానాల సంఖ్య 225 కు పెరగనున్నాయి. అదే జరిగితే రాజకీయ ఆశావహులకు కొంతవరకు అవకాశాలు మెరుగు పడినట్టే...విభజన చట్టంలో...2014 లో రాష్ట్ర విభజన జరిగింది. 175 అసెంబ్లీ స్థానాలతో పాటు 25 పార్లమెంటు స్థానాలతో నవ్యాంధ్ర ప్రదేశ్ ఏర్పాటయింది...ఇక తెలంగాణకు సంబంధించి 117 అసెంబ్లీ స్థానాలతో పాటు 17 పార్లమెంటు స్థానాలు మిగిలాయి...ప్రత్యేక పరిస్థితుల్లో రాష్ట్ర విభజన జరగడంతో పాలనా వికేంద్రీకరణ అవసరమని అప్పటి విభజన బిల్లులో స్పష్టం చేశారు...నియోజకవర్గాల పునర్విభజన తో నియోజకవర్గాల సంఖ్య పెరగాలని అందులో పొందుపరిచారు. కానీ రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు అవుతున్నా నియోజకవర్గాల పునర్విభజన జరగలేదు, నియోజకవర్గాల సంఖ్య పెరగలేదు...కానీ 2026 నాటికి నియోజకవర్గాల పెంపు అనివార్యమని తెలుస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉన్నట్లు సమాచారం...ప్రతీ పార్లమెంటు కి రెండు అసెంబ్లీ సీట్లు...ఏపీలో 25 పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. ప్రతి పార్లమెంటు స్థానం పరిధిలో ఏడు అసెంబ్లీ సీట్లు ఉంటాయి. ఈ లెక్కన 175 స్థానాలు కొనసాగుతున్నాయి...నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో ప్రతి లోక్సభ స్థానం పరిధిలో రెండు అసెంబ్లీ సీట్లు పెంచాలన్న ఆలోచన ఉంది...2026 ద్వితీయార్థంలో పునర్విభజన ప్రక్రియ ప్రారంభం కానుంది. వీలైనంత త్వరగా పునర్విభజన ప్రక్రియ పూర్తి చేసి కొత్త అసెంబ్లీ నియోజకవర్గాలను ప్రకటించాలని కేంద్రం భావిస్తోంది...కొద్ది రోజుల్లో జనగణనతో పాటు మహిళా బిల్లు కూడా ఆమోదం పొందనుంది. 2025 లో జనగణను పూర్తిచేసి.. వెనువెంటనే మహిళా బిల్లును సైతం ఆమోదం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. అటు తరువాత నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ప్రారంభం కానుంది...





## టీఎస్ యుటిఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 03 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండలంలోని, ముదిమాణిక్యం ఉన్నత పాఠశాలలో, మధ్యాహ్న భోజన సమయంలో, నూతన క్యాలెండర్ ను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శ్రీ మాధవరెడ్డి చేతుల మీదుగా, ఆవిష్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో, జిల్లా కార్యదర్శి సుదర్శన్, మండల అధ్యక్షులు బి, అశోక్, మండల కార్యదర్శి,టీ,నరసింహ, ఉపాధ్యక్షుడు ఎన్,నరేందర్, మండల కార్యదర్శి, సత్యనారాయణ, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మురుగుతో నరకప్రాయం - పట్టించుకోని అధికారులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా , జనవరి – 3 (ప్రజాబలం ప్రతినిధి)** సిరిసిల్ల పట్టణంలో గత కొన్ని రోజులుగా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యశీస్తగా మారిపోయింది. ఏకంగా మురుగు రోడ్లపై నిలిచిపోవడంతో ప్రజలు నడవడానికి ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ చూస్తున్న చిత్రం అనంతనగర్, సంజీవయ్యనగర్ లోనిది. డ్రైనేజీ పూర్తిగా నిండిపోవడంతో ప్రవహించక మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో అక్కడి స్థానికులు, నడకదారులు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టుపక్కల హాస్పిటల్స్ ఉండటంతో రోగులకు ఇబ్బందిగా మారింది. వార్డులలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, వర్షాకాలంలో వర్షం నీరుతో జలమయం అవుతుందన్నారు. పాఠశాల, కళాశాలలు ఉండే ప్రాంతం కావడంతో విద్యార్థులకు సమస్యగా మారింది. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే డ్రైనేజీ పూడికతీత పనులు చేపట్టాలని కోరుతున్నారు.



## డాక్టర్ మెతుకు ఆనంద్ కి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ.



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 3(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి,మోమిన్ పేట్ మండల సయ్యద్ అలీపూర్,మరియు మేక వనంపల్లి నాయకులు, మర్పల్లి మండలం పట్లూరు గ్రామ యువ కిరణాలు బిఆర్ఎస్ గులాబీలు తలారి రమేష్ వికాస్ జాన్,నాయకులు మరియు బంటారం మండల నాయకులు..ఈరోజు వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మరియు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,గారిని, వికారాబాద్ లోని వారి నివాసంలో కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోమిన్ పేట్ మండల అధ్యక్షుడు వెంకన్న బంటారం



మండల అధ్యక్షుడు మల్లేశంసయ్యద్ అలీపూర్ సర్పంచ్ జైపాల్ యాచారంసర్పంచ్ సంజీవరెడ్డిమేకవనంపల్లి మాజీ ఎంపిటిసి గోవర్ధన్ రెడ్డివార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లిగుండ్ల సర్పంచ్ ఏ పద్మ మృతునీ కుటుంబానికి ఆర్థిక సాయం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 3 (ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం పిల్లిగుండ్ల గ్రామంలో ఆకస్మికంగా మరణించిన పెద్ద గొల్ల నర్సింహులు కుటుంబాన్ని పరామర్శించి గ్రామ సర్పంచ్ ఆకుల పద్మ సంజీవరెడ్డి ఐదువేల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువ నాయకుడు భరత్ భూషణ్ రెడ్డి పాల్గొన్నారు

## భారతీయ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 3 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** భారతీయ తొలి మహిళ ఉపాధ్యాయురాలు జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలే సావిత్రిబాయి పూలే చేసిన త్యాగము పట్టుదలే ఈనాటి మహిళలకు స్ఫూర్తిదాత గా చరిత్రలో నిలిచిపోయారు ఈనాడు మహిళలు టీచర్లుగా కలెక్టర్లుగా ఐపీఎస్ గా డాక్టర్ గా సీఎంలు గా రాణిస్తున్నారంటే ఆనాటిసావిత్రిబాయి పూలే ఇచ్చిన స్ఫూర్తి బహుమానం అనివికారాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టరేట్ అవార్డు గ్రహీత సనా గారి కొండల్ రెడ్డి, తెలిపారు గొప్ప సంఘ సంస్కర్త రచయిత్రి స్ఫూర్తిదాత దళిత మహిళల హక్కుల కోసం అవిరాళంగా పోరాడి దేశంలో తొలి బాలికల పాఠశాల స్థాపించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి కులవివక్ష పితృ స్వామిక పి డలపై వీరనారి విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమాన్ని సామాజిక సంస్కర్త ఆధునిక భారత మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే బహుజనుల పాలిట చదువుల తల్లికి ఇవే మా నివాళులు అని తెలిపారు జనవరి 3 :1831 లో మహిళల చదువుల కోసం పోరాడిన ఈ దేశపు మొట్టమొదటి మహిళా టీచర్ అయినా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాలలో విద్యా వ్యాప్తి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్,సన్నగారి కొండల్ రెడ్డి తెలిపారు ,అదేవిధంగా అభివృద్ధి హక్కుల కోసం కృషిచేసిన ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సనా గారి కొండల్ రెడ్డితెలిపారు

## సమాజ సేవతోనే సంతృప్తి వెంకట్రావుపేట సర్పంచ్ నలిమేల రాజు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి** లక్షెట్టిపేట సమాజ సేవతోనే సంతృప్తి లభిస్తుందని వెంకట్రావు పేట సర్పంచ్ నలిమేల రాజు అన్నారు.శనివారం రోజున వెంకట్రావు పేట సేవా సమితి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాలలకు బెంచ్ లు,వాటర్ ప్యూరిఫైయర్ బహుకరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ×సమాజంలో విద్య ద్వారానే మార్పు సాధ్యమన్నారు. క్రమశిక్షణ, వినయ శ్రీలత కలిగిన విద్యార్థులే భవిష్యత్ లో ఉత్తమ పౌరులుగా రాణించి సమాజానికి మేలు చేస్తారని వివరించారు. సేవా భావం చిన్నతనం నుంచే అలవర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా వెంకట్రావు పేట సేవా సమితి కార్యక్రమాలు పేదలకు ఎంతగానో మేలు చేస్తున్నాయని తెలిపారు. మానవ సేవే మాధవ సేవగా భావించి సమితి సభ్యులు ముందుకు రావడం అభినందనీయమన్నారు.అంతకుముందు సేవా సమితి అధ్యక్షులు ఇండ్ల రమేష్ మాట్లాడుతూ× సమాజానికి సేవ చేస్తే తమకు ఏదో ఒకరోజు,ఏదో ఒక రూపంలో తిరిగి వస్తుందని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. సమాజం బాగుంటేనే మనం కూడా బాగుంటామన్నారు.పలువురు దాతల సహకారంతో 2 లక్షల 25 వేల రూపాయల విలువ గల డెస్క్ బెంచీలను,వాటర్ ప్యూరి ఫైయర్ ను ఉన్నత,ప్రాథమిక పాఠశాలలకు సమితి ఆధ్వర్యంలో అందించమన్నారు.అనంతరం సావిత్రి భాయ్ పూలే జయంతిని పురస్కరించుకొని పాఠశాలల మహిళల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ టి ఐ మెంబర్ అంకతి శ్రీనివాస్, ఎంపీడీఓ సరోజ,ఏం ఈ ఓ శైలజ, ఎస్సై సురేష్,మీస శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలు కు సన్మానం




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జనవరి 3** సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా కరీంనగర్ కలెక్టరేట్ లో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పదిమంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను ఎంపిక చేసి అడిషనల్ కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట చెందిన కస్తూరిబా గాంధీ పాఠశాలలో పిజిసిఆర్టి ఫిజిక్స్ గా ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న నీలోఫర్ సుల్తానా ను ఉత్తమ ఉపాధ్యాయురాలు ని గుర్తించి అడిషనల్ కలెక్టర్ అశ్విని తనాజీ వకాడే జి సి డి ఓ కృపారాణి ఆధ్వర్యంలో సన్మానించారు దీనికి జమ్మికుంట మండల విద్యాధికారి హేమలత కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సుప్రియ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## సుగవాసిని కలసిన టిడిపి నేతలు

రాయచోటి, జనవరి03: రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు సుగువాస ప్రసాద్ బాబును శనివారం పలువురు పార్లమెంటు పరిధిలోని టిడిపి నేతలు కలసి శుభాకాంక్షలు తెలిపారు రాజంపేట పార్లమెంట్ నూతన టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు కలిసి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాజంపేట నియోజకవర్గ సీనియర్ టిడిపి నేతలు..సరైన సమయంలో సమర్థుడైన యువనేతకు పగ్గాలు ఇవ్వడం మంచి నిర్ణయం అని,అలాగే ప్రసాద్ బాబు అధ్యక్షులుగా రాజంపేట నియోజకవర్గ అధివృద్ధికి,అలాగే ఎన్నో ఏళ్లుగా పార్టీ జెండా మోస్తున్న నికార్సైన కార్యకర్తల శ్రేయస్సు కొరకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని సీనియర్ నేతలు విజ్ఞప్తి చేసారు, రాజంపేట పార్లమెంట్ టిడిపి మాజీ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య మరియు భగవాన్ రెడ్డి,ఒంటిమిట్ట మండల సీనియర్ టిడిపి నాయకుడు కిరణ్ కుమార్, నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి కడితం రామమోహన్ నాయుడు,సిద్దవటం మాజీ సింగల్ విండో అధ్యక్షులు సుధా మురళి ,మాధవరం కూటమి నాయకులు అవ్వారు రవిశంకర్,సుండుపల్లె మైనారిటీ నేత చాంద్ బాషా,టిడిపి నేత వేంకటాద్రి నాయుడు,వార్డ్ సభ్యులు సామల చెంగయ్య,సిద్దవటం టీడీపీ నాయకుడు పుత్తా శివానంద,తదితర కార్యకర్తలు కలిసి శాలువ కప్పి పూల బోకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారురాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో బడిశెట్టి రవి గారి ముద్దుల తమ్ముడు బడిశెట్టి భరద్వాజ్ రాయల్(చిన్న) జన్మదిన వేడుకలను తన అభిమాన నాయకుడు,రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు సంక్షంలో కేక్ కట్ చేసి బడిశెట్టి భరద్వాజ్ రాయల్ (చిన్న) ప్రసాద్ బాబు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

# సావిత్రి బాయి పూలే జయంతి



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 3 జనవరి 2026**సావిత్రి బాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్రలోని నైగావ్ గ్రామంలో జన్మించి, నిరక్షరాస్యురాలై ఉండి భర్త జ్యోతిరావు పూలే సహకారముతో చదువుకొని భారత దేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా, సంఘ సంస్కర్తగా, కవయిత్రిగా, తోటి క్ష్మలు మరియు దళితుల విద్య, హక్కుల కోసం పోరాడుతూ బాలికల పాఠశాల ప్రారంభించారు. సత్యశోధక్ సమాజ్ స్థాపనలో కీలకపాత్ర పోషించి, లింగ వివక్ష, కుల అసమానతలపై పోరాడుతూ మహిళా సేవా మండల్ స్థాపించి, వితంతువుల హక్కుల కోసం పోరాడారు. అట్టి మహిళామణి సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో గల జ్యోతి రావు పూలే విగ్రహము వద్ద సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు గుడిసె యాదయ్య, మాజీ అధ్యక్షులు పంబల రాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు క్యాసారం శంకర్రావు మాదిగ, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గొడుగు సంజీవ, దళిత రత్న పత్యారా నరసింహ, కృష్ణమాచారి యాదయ్య, రాధాకృష్ణ శ్రీకాంత్ తది తరులు పాల్గొనడం జరిగినది.



# జర్నలిస్టుల సంక్షేమమే మా యూనియన్ ధ్యేయం

## టీజేఏ రాష్ట్ర అధ్యక్షులు కేవీ రమణారావు

## జర్నలిస్టుల సమస్యల పై కలెక్టర్ కు వినతి పత్రం

## జిల్లా సమాచార అధికారితో ప్రత్యేక సమావేశం

**ఖమ్మం ప్రతినిధి జనవరి 03 (ప్రజాబలం)** ఖమ్మం తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టజీూ) బలోపేతం మరియు జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జిల్లా కేంద్రంలో కీలక సమావేశం నిర్వహించారు టీజేఏ జిల్లా అధ్యక్షులు జి ఎన్ స్వామి ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం నగరంలోని ముఖ్య నాయకుల









సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీజేఏ రాష్ట్ర అధ్యక్షులు కె.వి. రమణారావు హాజరయ్యారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్న మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మరింత పటిష్టం చేయాలని అన్నారు క్షేత్రస్థాయిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, హెల్త్ కార్డ్స్, మరియు ఇళ్ల స్థలాల సాధన కోసం భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు జర్నలిస్టులందరూ ఐకమత్యంతో ఉంటేనే సమస్యల పరిష్కారం సాధ్యమని అన్నారు. జర్నలిస్టు సమస్యలపై పోరాడటానికి మా యూనియన్ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు జర్నలిస్టుల సంక్షేమం కోసం టీజేఏ నిరంతరం కృషి చేస్తోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అందేలా చూడటమే మా లక్ష్యం అని పేర్కొన్నారు జిల్లా అధ్యక్షులు జి. ఎన్ స్వామి మాట్లాడుతూ జిల్లాలో యూనియన్ విస్తరణకు మాతో కలిసివచ్చే జర్నలిస్టులతో జిల్లా నియోజకవర్గ స్థాయి మరియు ప్రెస్ క్లబ్ కమిటీలు త్వరలో ప్రకటిస్తామని తెలిపారు ఈ సమావేశంలో జిల్లా ముఖ్య జర్నలిస్టులు పాల్గొన్నారు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రంటిజేఏ రాష్ట్ర అధ్యక్షులు కెవి రమణ రావు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, జర్నలిస్టుల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం డి పి ఆర్ ఓ కార్యాలయం వెళ్లి డిపిఆర్ఓ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేకంగా చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తోమటి గంగాధర్ మత్తి రామకృష్ణ, షేక్ యాకుబ్ పాషా భూక్య ఉపేందర్ సంపత్ మాధవరావు ఇతరులు పాల్గొన్నారు

# ఇంటింటి పరిశీలనతో ఓటరు జాబితా మ్యాపింగ్

# లక్ష్యాలు సాధించాలి : సీఈఓ సుదర్శన్ రెడ్డి




**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జనవరి 3:**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా 2002 నుండి ఉన్న ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా 70 శాతం పూర్తి చేయాలని ఎఆర్ఓ, ఈఆర్ఒలకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్లతో సచివాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 నుండి ఉన్న ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియలో రోజుకు బిఎల్ఓ లకు30 నుండి 40 లక్ష్యాలు, సూపర్ వైజర్లకు 300 నుండి 400, ఎఈఆర్ఒ 3000 నుండి 4000, ఈఆర్ఓ లకు 30 వేల నుండి 40 వేల వరకు లక్ష్యాలను పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బిఎల్ఓలతో ఇంటింటికి వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలన చేయాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ మ్యాపింగ్ ప్రక్రియలో క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని అదేవిధంగా ఈ ప్రక్రియను పకడ్బందిగా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన చోట రాజకీయ పార్టీ నుండి అదనపు సిబ్బందిని, కంప్యూటర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక నియోజకవర్గం నుండి ఈఆర్ఓలతో మ్యాపింగ్ ప్రక్రియ ఏవిధంగా జరుగుతుందని, ఇందులో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏవిధమైన సహాయ సలహాలకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయము ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పాల్గొని ప్రధాన ఎన్నికల అధికారి సూచనలను తప్పకుండా పాటించి లక్ష్యాలను పూర్తి చేస్తామన్నారు.




# భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధికి చర్యలు

# పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 03** : భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు.శనివారం జిల్లాలోని జైపూర్ మండలం వేలాల లో గల గట్టు మల్లన్న స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,డి.సి.సి.అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,అధికారులతో కలిసి సందర్శించి మల్లన్న స్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ గట్టు మల్లన్న స్వామి ఆలయ అభివృద్ధికి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. మల్లన్న స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్లు, ఆలయ ప్రాంగణంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామని, ఈ క్రమంలో రహదారి ఏర్పాటుకు అవసరమైన అటవీ శాఖ అనుమతుల ప్రక్రియ త్వరగా చేపట్టాలని అధికారులకు సూచించారు.ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఎం.పి. లాడ్స్ క్రింద నిధులు కేటాయించి ఆలయ పరిధిలో అభివృద్ధి చర్యలు చేపడతామని,జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉప తహసిల్దార్,సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జనవరి 3** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్ ఎస్ ఎస్ (జాతీయ సేవా ఫథకం) ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీ. రమేష్ అధ్యక్షతన సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బీ రమేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి చేసిన సేవలను కొనియాడారు. సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోని యువత విద్యార్థులు ముందుకెళ్ళాలని అన్నారు. విద్యతోనే సమాజ అభివృద్ధి జరుగుతుందన్నారు. అనంతరం కళాశాల లోని మహిళ అధ్యాపకులను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎంబాడి రవి, లోఖండే రవిందర్, అకడమిక్ కో-ఆర్డినేటర్ రాజేంద్రం , స్టాఫ్ సెక్రటరి గణేష్, అధ్యాపకులు మాధవి, శ్యామల, ఉమాకిరణ్, రాజకుమార్ , కిరణ్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి , మమత, సుష్మ,రవిప్రకాశ్,శ్రీనివాస్, సినియర్ అసిస్టెంట్ తిరుపతి, రమేష్,అనుషా, ప్రశాంత్, సాయి, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వికేఎస్పీ జమ్మికుంట వాసవి క్లబ్

# ప్రమాణ స్వీకారం



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి జనవరి 3** జమ్మికుంట వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వికేఎస్పి జమ్మికుంట క్లబ్ కు 2026 సంవత్సరానికి అధ్యక్షులుగా గుండా రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి చందా సంతోష్, కోశాధికారి చిదురాల పూర్ణచందర్, ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగాలుగా సిరిపురం రాజేష్, గవర్నర్ పుల్లూరి బాలమోహన్, ఎల్లంకి ప్రదీప్,లతోపాటు వైస్ గవర్నర్ తంగళ్ళపల్లి రాజభాస్కర్, రివిజన్ చైర్ పర్సన్ రామిడి శ్రీనివాస్, జోన్ చైర్ పర్సన్ అయితు రమేష్, వాసవి క్లబ్ అధికారులు కె వెంకటేశ్వర్లు, గంప సురేందర్, అయిత సుధాకర్, సుద్దాల శ్రీనివాస్, యాంసాని రమేష్ బాబు, బళ్ళు రమేష్, పుట్టూరి రమేష్, అయిత రమాదేవి, రావికంటి నీలకంఠం, గుండా కేదారి, అయిత స్వాతి, గార్లతోపాటు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వికేఎస్పి క్లబ్ సేవలను అందరికీ అందే విధంగా కృషి చేస్తామని అన్నారు.

# బాలిక విద్యతో సమాజాభివృద్ధి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 03 :** బాలికా విద్యతో కుటుంబ, సమాజం అభివృద్ధి చెందుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శనివారం జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహసిల్దార్ రామచందర్,డి.సి.సి.అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి లతో కలిసి హాజరై విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ...బాలిక విద్య ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని తెలుపుతూ మహిళలు చదువుకునేందుకు విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతి రోజున విగ్రహావిష్కరణ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇల్లు బావుంటేనే సమాజం బాగుంటుందని తెలిపారు. సావిత్రిబాయి పూలే తన భర్త తో కలిసి బాల్య వివాహాలు, సతీసహగమనం లాంటి దురాచారాలను అరికట్టేందుకు అహర్నిశలు కృషి చేశారని, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మాలి ల సమస్యలను కేంద్ర దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని,మాలీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ఎం.పి. లాడ్స్ నిధులనుండి సహకరిస్తానని తెలిపారు. పెద్దపల్లి,మంచిర్యాల జిల్లాలలో 5 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు అయ్యాయని,మంచిర్యాల జిల్లాలో వందే భారత్ ట్రైన్ నిలుపుదల చేయడంతో ఎంతో మందికి ఉపయోగకరంగా ఉందని, తద్వారా రైల్వే శాఖకు ఆదాయం పెరిగిందని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని, ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు అవసరమైన మోలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్య ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యపడుతుందని తెలిపారు. మహిళా విద్యతో కుటుంబం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. భూమి ఉన్న వారికి భూమి, డబ్బు ఉన్న వారికి డబ్బు ఉంటుందని,కానీ చదువుకుంటే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, ఆదర్శంగా ఉండవచ్చని తెలిపారు. మహిళల సంక్షేమం,అభివృద్ధి కొరకు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ 2002 తో ఓటర్ల మ్యాప్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి






**రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి-03:(ప్రజాబలం ప్రతినిధి)**ఎస్.ఐ.ఆర్ 2002 జాబితాతో 2025 ఓటర్ల జాబితా ఓటర్ల మ్యాప్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఎన్నికల సంఘం రాష్ట్ర సీఈవో సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.ఎస్.ఐ.ఆర్ ఓటర్ల జాబితా 2025 పై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల సంఘం రాష్ట్ర సీఈవో సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం సమీక్ష నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికల సంఘం రాష్ట్ర సీఈవో సుదర్శన్ మాట్లాడుతూ రాష్ట్రం ఎస్.ఐ.ఆర్ ఓటరు జాబితా మ్యాపింగ్ ఇప్పటివరకు కేవలం 41 శాతం మాత్రమే చేసిందని, రాబోయే 15 రోజులలో కనీసం 70 మ్యాపింగ్ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్.ఐ.ఆర్ 2002 ను ఎస్.ఎస్.ఆర్ 2025 లింకేజీ ప్రక్రియలు బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి బూత్ స్థాయి అధికారి రోజుకు 30 ఎంట్రీలు టార్గెట్ గా చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్.ఐ.ఆర్ 2002 ను ఎస్.ఎస్.ఆర్ 2025 తో లింకేజీ ప్రక్రియ, అదే విధంగా 2002 ఓట్లతో కుటుంబ సభ్యుల లింకేజీ ప్రక్రియ పూర్తయి అధికారులు వేగవంతంగా పూర్తి చేయించాలని అన్నారు. ఎస్.ఐ.ఆర్ జాబితా రూప కల్పన అధికారికంగా ప్రారంభం కాగానే అవసరమైన మేర ఎన్యుమరేటరీ ఫారాలను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ప్రింట్ చేసుకొని సంబంధిత పోలింగ్ బూత్ లకు పంపిణీ చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి రెండు ఫారాల చోప్పున బి.ఎల్.ఓ దగ్గర అందుబాటులో పెట్టాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగూర్ గురుకులంలో టీ ఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

### ప్రిన్సిపల్ ఆగమయ్య, సూపర్డెంట్ గంగాధర్ చతుర మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 03 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా,:** పుల్కల్ మండలంలోని సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా, సింగూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సంఘం, క్యాలెండర్ను, సింగూర్ ప్రిన్సిపాల్ ఆగమయ్య, సూపర్డెంట్ గంగాధర్,ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న, (టీఎస్ యుటిఎఫ్ ను) కొనియాడారు ఈ కార్యక్రమంలో (టీ యస్ యుటిఎఫ్ )పుల్కల్ మండల ప్రధాన కార్యదర్శి తేరాటి, నరసింహ, కార్యదర్శి బొమ్మ శ్రీనివాస్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర ,సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు ఆదర్శం - తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 03** :భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకుని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య,ఇతర శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే బాలికా విద్యను ప్రోత్సహిస్తూ సమాజ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. మహిళ సాధికారత, బాల్య వివాహాలు, సతీసహగమనం దురాచారాల నిర్మూలనకు కృషి చేశారని, సమాజ అభివృద్ధికి బాలిక విద్య ఆవశ్యకతను తెలియజేశారని తెలిపారు.బాల బాలికలను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అనిర్వచనీయమైనదని, విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని, విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించేలా ప్రోత్సహించాలని తెలిపారు. బాలిక విద్యకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థినులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి విద్యను అభ్యసించేలా చైతన్య పరచాలని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మోలిక సదుపాయాలు కల్పించడంతో పాటు మధ్యాహ్న భోజనంలో మెనూను అమలు చేస్తూ పౌష్టిక ఆహారం అందిస్తుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా గుణాత్మక విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడారంగంపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ఆయా రంగాలలో ప్రోత్సహించి ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాలని తెలిపారు. అనంతరం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన 10 మంది మహిళ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి జ్ఞాపకలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాదులు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శనివారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నీరజ కు వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానంద ఆధ్వర్యంలో కార్యవర్గం శాలువాతో ఘనంగా సన్మానించి, 2026 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సదానంద మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో, ఆనందోత్సవాల మధ్య జీవితం గడపాలని కోరారు. అదేవిధంగా వేములవాడ సీనియర్ సివిల్ జడ్జ్ అజయ్ కుమార్ జాదవ్ , జూనియర్ సివిల్ జడ్జ్ జ్యోతిర్మయి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, కోళ్ల శ్రీనివాస్, గుజ్జే మనోహర్, కనికరపు శ్రీనివాస్, సాగరం శ్రీధర్, తమిరీ అన్నపూర్ణ, మొగిలి సుజాత, పడిగెల మమత తదితరులు పాల్గొన్నారు.

# గృహ జ్యోతి పథకం ఇందిరమ్మ రాజ్యానికి ప్రతీక. వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న గృహ జ్యోతి పథకం ఇందిరమ్మ రాజ్యానికి నిదర్శనంగా గ్రామ గ్రామాన కనిపిస్తుందని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శాసనసభలో శనివారం రోజు పేర్కొన్నారు. పేదలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలు ఎప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అమలయ్యాయని ఆయన గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యం ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా, నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం ద్వారా పేద కుటుంబాల పై భారం తొలగిందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వరుసగా మూడు నెలలు కరెంటు బిల్లు కట్టకపోతే విద్యుత్ కనెక్షన్ కట్ చేసేవారని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో సుమారు 90 శాతం మంది, పట్టణ ప్రాంతాలలో 65 నుంచి 70 శాతం మంది కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందితోందని తెలిపారు. ఈ పథకం ద్వారా పేదలకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గృహజ్యోతి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు ప్రజల పన కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల జారీ, రైతు రుణమాఫీ, మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం వంటి పథకాలు పేదల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని ఆయన అన్నారు. ఇండ్లు లేని వారికి భారీ ఎత్తున గృహ నిర్మాణ కార్యక్రమాన్ని ఇందిరమ్మ ప్రారంభించింది అని గుర్తు చేస్తూ, మధ్యలో 10 ఏళ్లు బిఆర్ఎస్ పాలనలో చెప్పిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అనేక గ్రామాలలో ఒక్కటైన అందలేదని ప్రజలు గుర్తు చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. వేములవాడ నియోజకవర్గంలో ఇప్పటికే 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు, నాయకుల సహకారంతో ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రజా పాలన, ఇందిరమ్మ రాజ్యం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందని ఆది శ్రీనివాస స్పష్టం చేశారు.

## సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా బీసీ సాధికారిత సంఘ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు.

### స్త్రీ జాతి ఔన్నత్యం కోసం, స్త్రీ విద్య కోసం జీవితాన్ని దార పోసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే



.వేములవాడ టౌన్, (ప్రజాబలం), చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా శనివారం రోజున వేములవాడ పట్టణంలోని ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్త్రీ విద్య కోసం, తన జీవితాన్ని దార పోసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని, స్త్రీ జాతి ఔన్నత్యం కోసం, అణిచివేతకు గురి అయిన కులాల స్వేచ్ఛ కోసం చేసిన త్యాగాలు మరువలేనివని, మహిళా సాధికారిత కోసం సావిత్రిబాయి పూలే ఎంతగానో శ్రమించారని, భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు కావడం మహిళలే కాకుండా ఈ దేశం గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా, విద్యను అభ్యసించాలని, పురుషులతో సమానంగా ఉద్యోగాలు చేయాలని, రాజకీయ రాణించాలని, అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఎన్నో విధాలుగా ప్రయత్నాలు చేసిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే అని పొలాస నరేందర్ కొనియాడారు. బీసీ సాధికారిత ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే కృషి నేడు మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్నారన్నారు. ముఖ్యంగా ప్రభుత్వాలు మహిళలకు రాజకీయాలలో రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాలలో సరియైన ప్రాతినిధ్యం కల్పించడంతోపాటుగా, మహిళలకు ప్రత్యేకంగా విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కళాశాలలు, జూనియర్ కళాశాలలు, గురుకుల పాఠశాలలు, వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పురుషులతో సమానంగా స్త్రీ లు అన్ని రంగాలలో ముందుకు వెళుతున్నారని అందుకు చాలా గర్వంగా ఉందని వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నేతలు ఉయ్యాల భూమయ్య గౌడ్, కూరగాయల మల్లేశం, చేను హేళపతి, ముద్రకొల నరసయ్య, తీగల హరీష్, జవ్వాజి బాలరాజు, అన్నారపు ఇస్తారి, లక్ష్మి రాజం, దొంద్ర లింగమూర్తి, మహేందర్, నాంపల్లి రాజు, వడ్డెర జంపయ్య, అనిల్, దేవయ్య, ముద్రకోల అనిల్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగించే ఫ్రాడ్ కా పుల్ స్టాప్ కార్యక్రమం.

### వేములవాడ రూరల్ మండల గ్రామాలలో అవగాహన-ఎస్సై వెంకట్రాజం

### .గ్రామాలలో సైబర్ క్రైమ్ పై అవగాహన కోసం పోస్టర్ల అంటివేత.





వేములవాడ టౌన్, (ప్రజాబలం), రాజన్న సిరిసిల్ల జిల్లాలో సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తెలంగాణ సైబర్ క్రైమ్ వారి ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా పుల్ స్టాప్ కార్యక్రమంలో భాగంగా పోస్టర్లతో అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ సైబర్ వారియర్ కానిస్టేబుల్ రాజశేఖర్ మండలంలోని వట్టెంల, పాజుల్ నగర్, తురక కాశీనగర్, నమిలి గుండుపల్లి, నూకలమర్రి, చెక్కపల్లి మరియు ఎదురుగట్ల గ్రామాలలో వ్యాపార సంస్థలు, బస్టాండ్ కూడల్లు, పాఠశాలలు, షాపింగ్ మాల్స్, గ్రామపంచాయతీ కార్యాలయాలలో సైబర్ క్రైమ్ నివారణ పై పోస్టర్లను అంటించారు.

ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం మాట్లాడుతూ ఏపీకే ఫైల్స్, స్కాం ప్రస్తుతం అధికంగా జరుగుతుంది అని ఎవరు కూడా ఏపీకే ఫైల్స్ ఇన్స్టాల్ చేసుకోవద్దు అని ఆన్లైన్ మోసాలు, ఫోన్ కాల్స్ ద్వారా జరిగే మోసాలు, నకిలీ లింకులు, ఓటిపి దుర్వినియోగం వంటి వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని లింకులపై క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత వివరాలు ఎవరికీ తెలియజేయకూడదని తెలిపారు. సైబర్ నేరాలకు గురి అయిన వెంటనే 1930 హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేయాలని, లేదా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ క్రైమ్ నివారణలో ప్రజల సహకారం ఎంత అవసరమని, ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉంటే మోసాలను అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ రాజశేఖర్, వినయ్ కుమార్, స్థానికులు పాల్గొన్నారు.

## అదుపు తప్పిన కారు..పలువురికి గాయాలు

బెంగళూరు కర్ణాటకలోని ఉడుపిలో ఒక ఆటోమేటిక్ కారు బీభత్సం సృష్టించింది. కారు డోర్ సరిగ్గా మూయకపోవడంతో వాహనం నియంత్రణ కోల్పోయి అదుపులేకుండా వెనక్కి, ముందుకు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో రోడ్డుపై వెళ్తున్న పలువురు గాయపడ్డారు. డ్రైవర్ బ్రేక్, యాక్సిలరేటర్ పెడల్స్ మధ్య గందరగోళానికి గురవ్వడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలవుతోంది.

## దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలలో పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి.

### తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బత్తుల మహేందర్ యాదవ్.




వేములవాడ టౌన్, (ప్రజాబలం), శనివారం రోజున వేములవాడ అర్బన్ మండలంలోని చింతలటానా గ్రామంలోని ప్రీ ప్రైమరీ పాఠశాలలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బత్తుల మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా ఆమెకు ఘన నివాళు లర్పించడం జరిగింది. అనంతరం మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేయడం జరిగింది మరియు విద్యార్థులకు స్వీట్స్, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల మహేందర్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశం మొట్టమొదటి ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే, సమాజం కోసం మంచి చేద్దాం అనుకునే ప్రతి ఒక్కరు కూడా నడిచేది ముళ్లబాటలోనే, సాటివారి కోసం బ్రతికేవారు చేయాల్సింది ఒంటరి ప్రయాణమే, ఆ ఒంటరి ప్రయాణంలో చిత్కరాలు లెక్క నేనన్ని అవమానాలు లెక్కలేనని అవమానాలు, అయినా అనుకున్నది సాధించాలనే ఆశ ఆ నువంతైన తగ్గదు. నర నరాల్లో ఎగిసిపడే ప్రతి రక్త కణం ఉద్యమం వైపే నడిపిస్తుంది. పేదలకు మంచి చేయాలని ఆమె ఆకాంక్ష కోట్లాది గుండెల్లో కొలువైన దేవతగా నిలిచిపోయేలా చేసింది. ఎన్నో రకాల ఒడిదొడుకులు ఎదుర్కొంటూ మహిళలని చైతన్యం కలిగించి ఎంతోమంది జీవితాలలో వెలుగులు నింపిన సంఘసంస్కర్త భారత దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చరిత్ర నేటి మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని ఆమె జీవిత చరిత్ర తెలుసుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. సావిత్రిబాయి పూలే అట్టడుగు వర్గాల, మహిళల హక్కులు నిరాకరించబడిన దేశంలో ఆనాటి కట్టుబాట్లను, సాంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను ధిక్కరించిన భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, రచయిత్రి, అణగారిన వర్గాల మాతృమూర్తి సావిత్రిబాయి పూలే. విద్య ద్వారానే స్త్రీ జాతి విముక్తి సాధ్యమని బలియంగా నమ్మి దేశంలో మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించింది. పితృ సౌమ్యానికి వ్యతిరేకంగా పోరాడి, కుల వ్యవస్థ పునాదులను పపెకిలించిశూద్రులు, అస్పృశ్యులు, మహిళల సకల హక్కుల కోసం పోరాడడం సామాజిక బాధ్యతగా స్వీకరించిన దీశాలి. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు పార్వతి మహేష్ గౌడ్, చొక్కాల ప్రశాంత్, లింగంపల్లి రమేష్, గడ్డి ప్రశాంత్, వల్లపు రాజు, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు.



వేములవాడ టౌన్, (ప్రజాబలం), సావిత్రిబాయి పూలే తన 17వ సంవత్సరం లోనే బాలికల కొరకు ప్రత్యేకంగా పాఠశాల ఏర్పాటు చేశారు. తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో ఆమె చదువుకోవడమే కాకుండా బాలికల చదువు కోసం పోరాటం చేశారు. క్ష్మల విద్యాభివృద్ధికి కృషిచేసి, బాల్య వివాహాలపై అలుపెరుగని పోరాటం చేసిన మ న్నత వ్యక్తి, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని తెలంగాణ ప్రభుత్వం జనవరి మూడవ తేదీన అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన సందర్భంగా విద్యార్థిని, విద్యార్థుల భవిష్యత్తుకు తమ వంతుగా విద్య బుద్ధుల నేర్పుతున్న మహిళా ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సన్మానించాలన్న ఉద్దేశంతో వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో పనిచేసే మహిళ ఉపాధ్యాయులను శనివారం రోజున మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడమే కాక విద్యార్థిని, విద్యార్థులు చెడు మార్గాలలో ప్రయాణించకుండా సక్రమ మార్గంలో ప్రయాణించేలా కృషి చేస్తున్న ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని ఈ సందర్భంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బన్నాజీ తో పాటు పాఠశాల సిబ్బంది మరియు ట్రస్టు సభ్యులు మధు మహేష్, వో డ్వాల వేణు. మహమ్మద్ అబ్దుల్ రఫీక్, సగ్గు రాహుల్, పసుల శ్రీనివాస్, అన్నం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ ఆకస్మికతానికి చేశారు



అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 3 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా: తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్, డాక్టర్ అజయ్ కుమార్, శనివారం సంగారెడ్డి జిల్లాలోని, పటాన్ చెరువు, జోగిపేట, పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ డాక్టర్ సౌజన్య, వైద్యులతో కలిసి, ఆస్పత్రిలోని వార్డు లన్ని కలియతిరిగారు, ఆస్పత్రిలో రోగులతో నేరుగా ముచ్చటించారు, ఇక్కడ అందుతున్న వైద్య తీరు గురించి, వారిని అడిగి



తెలుసుకున్నారు, ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురమ్మని, ఆయన కోరగా, ఇక్కడ ఎలాంటి సమస్యలు లేవని పేషెంట్లు వెల్లడించినట్లు, వైద్యులు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com